



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 29 మార్చి 2023





సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రకు బ్రహ్మరథం పడుతున్నారు

- రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేసేందుకు సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ,మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. జనచైతన్యయాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉపన్యాసాలు, కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తున్నట్టు తెలిపారు. పాలకులు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజలకు వివరిస్తూ, ప్రజల బాధ్యతను గుర్తు చేస్తూ చేస్తున్న యాత్రకు వేళా సంఖ్యలో , లక్షల సంఖ్యలో మంది బలపరుస్తునట్టు తెలిపారు. దేశం 135 కోట్ల జనాభా ఉన్నా ఉమ్మడి కుటుంబం అని, ప్రజలకు సేవ చేయాల్సిన బీజేపీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా దుర్మార్గమైన నల్ల చట్టాలను తీసుకువచ్చిందన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు. 50 లక్షల కోట్ల బ్లాక్ మనీని వెనక్కి తీసుకోవచ్చు రైతుల అకౌంట్లో జమ చేస్తామన్న మోడీ నేటికీ ఎందుకు చేయలేదన్నారు. నోట్ల రద్దు పేరుతో వెయ్యి రూపాయలు నోటులు రద్దుచేసి 2000 నోట్ తయారు చేసిన ఘనత మోడీదన్నారు. రైతు చట్టాలకు వ్యతిరేకంగా చేసిన ఉద్యమంలో సుమారు 750 మంది రైతుల ప్రాణాలు కోల్పోయారన్నారు. గతంలో 450 గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం 1250 రూపాయలకు చేరిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ గంపగుత్తగా కార్పొరేట్ వారికి దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో ...

దుంపల మల్లారెడ్డి త్యాగం గొప్పది

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు











నవతెలంగాణ- భువనగిరిరూరల్

నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో దుంపల మల్లారెడ్డి చేసిన పోరాటం గొప్పదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభమైన సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా యాత్రకు ఆ పార్టీ జిల్లా శ్రేణులు , డప్పు,కోలాటాల కళాకారుల నత్యాలతో జిల్లా కేంద్రానికి చేరుకున్న యాత్రకు స్వాగతం పలికారు. భువనగిరి రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమైన జనచైతన్య యాత్ర ర్యాలీ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా మీదుగా భువనగిరి బంజారాహిల్స్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభ స్థలానికి చేరుకుంది.ర్యాలీలో భాగంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు యాత్ర. రథసారధి ఎస్.వీరయ్య, బృందం సభ్యులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు .అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం దుంపల మల్లారెడ్డి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలోఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, యాత్ర రథసారథి ఎస్.వీరయ్య ప్రసంగించారు. అనంతరం చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ సాయుధ పోరాటంలో వారి కుటుంబం చేసిన త్యాగం వెలకట్టలేనిదన్నారు. దుంపల మల్లారెడ్డి రాసిన పుస్తకాలను అందరూ చదవాలని కోరారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. భువనగిరి డివిజన్ కార్యదర్శిగా ఆయనతో కలిసి పనిచేసినట్టు తెలిపారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కనుసైగల్లో మనువాద సిద్ధాంతాన్ని ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తున్నన్నారు. బండి సంజయ్ ఉపన్యాసం హిందూ, ముస్లింలు , క్రిస్టియన్లు మధ్యలో కొట్లాల ఉంటుందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అక్కడ ఏం చేస్తుందో చెప్పలేక మతం పేరుతో రాజకీయాలు చేయడం అలవాటైపోయిందన్నారు. దేవుడు, పండుగలు అంటూ ఏదో ఒక రకంగా ప్రచారం చేసుకుంటూ ప్రజల మధ్య కులం, మతం పేరుతో చిచ్చు రేపే ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగంలో ప్రజలకు ఇచ్చిన హక్కులను కాలరాయడం కోసం బీజేపీ నీచ రాజకీయాలకు పాల్పడుతుందన్నారు.తెలంగాణలో అధికారంలోకి రావడానికి బీజేపీ ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం చేసిన వీర తెలంగాణ గడ్డ అని, బీజేపీ ఆటలు ఇక్కడ సాగనివ్వబోమన్నారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయడం కోసమే సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర చేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మతతత్వ బీజేపీని ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు , లౌకిక శక్తులు అందరూ కలిసి ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు.

దుంపల మల్లారెడ్డి గొప్ప నాయకుడు
నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి

దుంపల మల్లారెడ్డి గొప్ప నాయకుడని, అతనితో కలిసి తాను పని చేశానని, సీపీఐ(ఎం) రాష్ట్రనాయకులు నల్గొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. దుంపల మల్లారెడ్డి పేరుమీద స్మారక భవన నిర్మించడం గొప్ప విషయమన్నారు.మల్లారెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగాడుతూ సామాజిక న్యాయం అమలు చేయకపోవడం వంటి విషయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళినప్పుడు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందన్నారు. మోడీ పేదలపై పన్నులు వేసి, సంపన్నులకు సహకారం అందిస్తున్నాడని ఆరోపించారు. మతం పేరుతో రాజకీయం చేయడం, ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటుపరం చేయడం కంపెనీలను మూసివేయడం ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రతి సీపీఐ(ఎం) కార్యకర్త కంకణ బద్దులై పని చేయాలని కోరారు.





ప్రజా ఉద్యమాల కేంద్రంగా యాదాద్రి-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

ప్రజా ఉద్యమాలకు కేంద్రంగా భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్మించిన కామ్రేడ్ దుంపల మల్లారెడ్డి స్మారక భవనం పనిచేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పేరిట ఈ భవన నిర్మాణం జరిగిందన్నారు. ఈ భవనం నిర్మాణానికి గూడూరు అంజిరెడ్డి చైర్మెన్‌గా ఉండి అందరి సహకారంతో పూర్తిచేయడం జరిగిందన్నారు. ఈ భవన నిర్మాణానికి కుటుంబ సభ్యులు సహకారం అందించారని, జిల్లాలోని అన్ని మండలాల సీపీఐ(ఎం) నాయకులు, మద్దతుదారులు, స్వచ్ఛందంగా సహకారం అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందో , ప్రజలకు తెలియజేయడమే ఈ యాత్ర ఉద్దేశం అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి తొమ్మిదేండ్లకాలంలో అనేక ప్రజా వ్యతిరేక ఉద్యమాలను, రైతు ఉద్యమాన్ని కూడా అణచివేసే ప్రయత్నం చేసిందన్నారు. రైతులు చేసిన ఉద్యమానికి బీజేపీ ప్రభుత్వం తలొగ్గి, తప్పని పరిస్థితి ఏర్పడటం వల్ల రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేసిందన్నారు. నిత్యవసర వస్తువులను పెంచడం, సామాన్యులకు ఇబ్బందులు కలిగించడం లాంటి అనేక కార్యక్రమాలపై జన చైతన్య యాత్ర ప్రజల్లో అవగాహన కల్పిస్తుందన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా వచ్చి యాత్రకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ప్రకటించారన్నారు.

బీజేపీమత రాజకీయాలు చేస్తుంది-బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య

కేంద్రంలోని అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలను చేస్తుందని బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య ఆరోపించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్రకు ఆయన మద్దతు తెలిపి అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాజకీయాలు వేరని, మతం వేరన్నారు. మతం అంటే ఒక నమ్మకం అని, ఎవరి ఆచార వ్యవహారాలు వారివని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారి త్యాగాలను కొనియాడారు. నైజాం నవాబుకు, రజాకార్లకు, వ్యతిరేకంగా పోరాడి , గెలిచి నిలిచిన గడ్డ భువనగిరి అన్నారు. వీర తెలంగాణ పోరాటం చేసిన ఈ గడ్డపై మత రాజకీయాలకు చోటు లేదన్నారు.

దుంపల మల్లారెడ్డి ఆశ సాధనకు కృషి చేయాలి-
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లిఅనురాధ

దుంపల మల్లారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ కోరారు. బహిరంగ సభ ముగింపు సందేశాన్ని ఇచ్చారు. దుంపల మల్లారెడ్డి వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన కుటుంబాన్ని సైతం త్యాగం చేయాల్సి వచ్చిందన్నారు. ఆశయం కోసం అన్నీ వదులుకొని చివరి వరకు పోరాటం చేసి ఆ గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని కోరారు. ప్రజలను సంఘటితం చేసేందుకే సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర చేపట్టిందన్నారు.

దుంపల మల్లారెడ్డి జీవితం యువతరానికి ఆదర్శం
దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ చైర్మెన్ గూడూరు అంజిరెడ్డి

దుంపల మల్లారెడ్డి జీవితం నేటి యువతరానికి ఆదర్శమని దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ చైర్మెన్ గూడూరు అంజిరెడ్డి అన్నారు. దుంపల మల్లారెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో తన కుటుంబాన్ని త్యాగం చేశారని సేవలను గుర్తు చేశారు. మల్లారెడ్డి ని కలుసుకోవడానికి తన భార్య కూతురుతో పసిపాపగా ఉన్నప్పుడు, పోలీసుల భారీ నుండి తప్పించుకోవడానికి తన కూతురు రైల్లో వదిలేయడం జరిగిందన్నారు. నిజాం నవాబుకు అప్పట్లో జరిగిన పెత్తందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన ముందుండి పోరాటం చేశారని జైలు జీవితం సైతం గడిపిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన ఆశయ సాధనకు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జన చైతన్య యాత్ర బృందం సభ్యులు జయలక్ష్మి, జల్లెల బాలకృష్ణ స్కైలబ్ బాబు, పైళ్ల ఆశయ్య, జగదీష్, అడివయ్య, ఆ పార్టీ రాష్ట్ర కమిటీసభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నర్సింహ, బొల్లు యాదగిరి, సిర్పంగి స్వామి, బూరుగు కృష్ణారెడ్డి, ఎండి.పాష, గంగదేవి సైదులు, బండారు నర్సింహ, దోడ యాదిరెడ్డి, జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బబ్బూరి పోషెట్టి, మద్దెల రాజయ్య, వనం ఉపేందర, బొలగాని జయరాములు, మద్దెపురం రాజు,అవ్వారు రామేశ్వరి, గుండు వెంకటనర్సు, రాచకొండ రాములమ్మ, ఎం యాదయ్య, ఎక్బాల్, ఈర్లపల్లి ముత్యాలు, బండారు శ్రీరాములు, ర్యాకల శ్రీశైలం, పోతరాజు జహంగీర్, తుర్కపల్లి సురేందర్, గండమల్ల మాతయ్య, దాసరి మంజుల, కల్లూరి నాగమణి, మంచాల మధు పాల్గొన్నారు.



మల్లు స్వరాజ్యం జీవితం సమాజానికే అంకితం

- మల్లు వెంకట్‌రెడ్డి, స్వరాజ్యం ఆదర్శ దంపతులు
- ఎంవీఎన్ పేరుతో జిల్లాలో సీపీఐ(ఎం) అనేక కార్యక్రమాలు
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్



నవతెలంగాణ-నల్లగొండ

మల్లు స్వరాజ్యం జీవితం అంతా సమాజానికి అంకితం చేసిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ అన్నారు. ఆమె మృతదేహాన్ని కూడా జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీకి ఇవ్వాలని ముందే చెప్పిందని తెలిపారు. స్వరాజ్యం ప్రథమ వర్థంతి సందర్భంగా మార్చి 17 నుండి 19 వరకు సెటిల్ బ్యాట్మెంటన్ క్రీడలను నల్లగొండ ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన వారికి మంగళవారం టౌన్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పంతులు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా జరిగిన ఇండోర్ షటిల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన బహుమతులు ప్రధానం చేసి మాట్లాడారు. మల్లు స్వరాజ్యం పేరుతో షటిల్ బ్యాట్మెంటన్ క్రీడలను నిర్వహించిన కుటుంబ సభ్యులను, క్రీడల్లో ఆడిన క్రీడాకారులను అభినందించారు. గెలుపు ఓటములు ఎలా ఉన్నా క్రీడల్లో పాల్గొనడమే విజయంగా భావించాలన్నారు. వీర వనిత తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం తను భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ ఆమె జీవితమంతా ప్రజా పోరాటాలకు, కష్టజీవుల కోసమే పని చేసిందని గుర్తు చేశారు. ఆమె తల్లి చొక్కమ్మ చిన్నతనంలోనే తన సోదరుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి తెచ్చుకున్న అమ్మనవలను స్వరాజ్యంతో చదివించడం వల్ల ఆమెపై ప్రభావం పడి నాటి నైజాం భూస్వామ్య వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలోకి వచ్చిందన్నారు. మల్లు వెంకట్ నరసింహారెడ్డి, స్వరాజ్యం గొప్ప ఆదర్శ దంపతులే కాకుండా ఈ సమాజానికి తన జీవితమంతా త్యాగం చేశారని కొనియాడారు. నేటి నాయకుల్లాగా కాకుండా తమ కుటుంబ సభ్యులను కూడా మార్కిస్టు పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులుగా పనిచేస్తున్నారని చెప్పారు. అనేక ప్రజా ఉద్యమాలకు ప్రత్యక్షంగా నాయకత్వం వహించారని పేర్కొన్నారు. ఎంవీఎన్ పేరుతో నల్లగొండ జిల్లాలో అనేక సామాజిక కార్యక్రమాలు సీపీఐ(ఎం) చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లు నాగార్జున్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, ఎంవీఎన్ ట్రస్ట్ కార్య నిర్వాహక కార్యదర్శి పీ నర్సిరెడ్డి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతయ్య, పీడీ రాజ్‌కుమార్, సీఐ ఆదిరెడ్డి, డిప్యూటీ ఈఈ ప్రభాకర్, గండూరి శ్రీనివాస్, శేఖర్, హేమంత్, ఉపేందర్ స్వామి, జనార్థన్, దామోదర్,మురళి, పార్థు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆదాని ఆస్తుల పెంపకం కోసం..

ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేటీకరణ

- మోడీ పాలన దోపిడి పాలన
- కేంద్రం నుంచి రావాల్సిన 30 వేల కోట్లు ఇవ్వడం లేదు
- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

ఆదాని అంబానీ ఆస్తులను పెంచేందుకు కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తున్నారని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలోని చండూరు రోడ్‌లో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరిచే విధంగా ధరలు పెంచి పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలకు కొమ్ము కాసే విధంగా మోడీ పాలన దోపిడి పాలనగా మారిందన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు ఫ్లోరోసిస్ సమస్యతో అవస్థలు పడుతుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించారని, మునుగోడు నియోజకవర్గంలో గత 8 సంవత్సరాలుగా ఒక్క ఫ్లోరోసిస్ కేసు నమోదు కాలేదని తెలిపారు. బీజేపీ పరిపాలిస్తున్న 6 గంటల కరెంటు ఇస్తూ మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల నుండి పైసలు వసూలు చేస్తున్నారని, కానీ తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు విద్యుత్ అందిస్తూ మోటార్లకు మీటర్లు పెట్టకుండా బీజేపీపై పోరాడుతున్నామని చెప్పారు.



సమస్యల పరిష్కారానికి పాడుపడతా..
మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు పాటుపడతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గత నాలుగు నెలల కాలంలోనే 80 కోట్ల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు అంతర్గత డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎంపీపీలు కర్నాటి స్వామి యాదవ్, చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి, జెడ్పీటీసీలు నారబోయిన స్వరూపారాణి, మర్రిగూడ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దోకూరి శ్రీనివాస్ రెడ్డి, మునగాల నారాయణరావు, వేనాపెల్లి వెంకటేశ్వరరావు, పల్లె రవికుమార్, నారబోయిన రవి ముదిరాజ్, మండల అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, వివిధ మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సద్దలచెరువుకు కొత్త శోభ

- రూ.72 లక్షల వ్యయంతో పైలాన్

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేట పట్టణానికి ఆహ్లాదానికి ఆదెరువుగా ఉన్న సద్దలచెరువుకు మరో కొత్త శోభ జతకానున్నది.చెరువు మధ్యలో 100 అడుగుల ఎత్తుతో ఒక కట్టడం దాని కింది భాగాన ఆహ్లాద ఫలితమైన గార్డెన్ సేద తీరేందుకు ఒక క్యాంటీన్ ఇతర సౌకర్యాతో నిర్మాణానికి మంగళవారం శ్రీకారం చుట్టారు.ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ రామనుజులరెడ్డితో పాటుగా నిర్మాణ పనుల్లో అనుభవం గడిచిన సంస్థ ప్రతినిధులు మొత్తం నిర్మాణం జరగవలసిన ప్రాంతాన్ని పరిశీలించారు. రూ.72 లక్షల వ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మించనున్నారు.పట్టణంలోని ప్రజలు ఆహ్లాదాన్ని పంచుకునేందుకు అక్కడికి చేరుకునే అవకాశం ఉంది. ఇప్పటికే బోటింగ్ సౌకర్యాన్ని కల్పించిన పురపాలక సంఘం పట్టణ ప్రజలకు ఈ ఆహ్లాదపు కట్టడాన్ని త్వరలో అందించనుంది.సూర్యాపేట ప్రజలకు ఇది నిజంగానే ఒక వరం నగరాలలో మాత్రమే ఉండే ఇలాంటి వినోద భరిత నిర్మాణాలు సూర్యాపేటలో కూడా ఏర్పాటు చేయడం ఆనందదాయకమేనని పర్యాటకులు పేర్కొంటున్నారు.ప్రజలు కొద్దిసేపు ఉండి తిరిగి బోట్ల ద్వారా బయటికి వచ్చే అవకాశం ఉంది.ఈ ఆహ్లాద వాతావరణం సాధ్యమైనంత త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానునట్టుగా కమిషనర్ తెలిపారు.ఐలాండ్ ,వాటర్‌ఫౌంటేన్, గ్రీనరీ నందు నిర్మించనున్న పైలాన్ నిర్మాణంపనులలో భాగంగా ప్రత్యేక బల్లకట్టును తీసుకొచ్చి చెరువంతా తిరిగి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఈఈ జీకేడీ.ప్రసాద్, డీఈ సత్యారావు,ఎస్ఎస్ఆర్‌ప్రసాద్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

'మేరీ మదర్'లో ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మేరీ మదర్ పాఠశాల ప్రిన్సిపాల్ మేరి విజ్ఞి అన్నారు.మంగళవారం పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.ప్రతి విద్యార్థి ఒక ఉన్నతలక్ష్యాన్ని ఎంపిక చేసుకొని ఆ లక్షయ సాధన దిశగా కృషి చేయాలని సూచించారు.పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికను అనుసరించాలన్నారు.ఈ ఫలితాలు విద్యార్థి భవిష్యత్‌ను దిశానిర్దేశం చేస్తాయన్నారు.విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయన్నారు.లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమని,ఇష్టపడి చదివి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు,గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రిన్సీ, సిస్టర్లు హెలెన్, జ్యోతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్త నమూనాల సేకరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని ఔర వాణి గ్రామంలో సోమవారం రాత్రి ఫైలేరియా వ్యాధి గ్రస్తులను గుర్తించడానికి 300 మంది నుండి రక్తనమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఆర్.దుర్గయ్య పాల్గొని మాట్లాడుతూ మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రక్త పూతల నమూనాలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్యాధికారి బడుగు శ్రీరాములు, పది మంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



రెండో రోజు ప్రజాబాట

నవతెలంగాణ-నల్లగొండ రూరల్


గడప గడపకి ప్రజా బాట మంగళవారం రెండవ రోజుకు చేరుకుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామా రాజు యాదవ్ తెలిపారు. నల్లగొండ పట్టణంలో ప్రజా సమస్యలు తెలుసుకొవడానికి పానగల్ మొదటి వార్డ్ నుండి గడప గడపకి రామరాజు అనే కార్యక్రమాన్ని రెండవ రోజు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలుస్తూ సమస్యలు తెలుసుకుంటూ కేసీఆర్ సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజలతో మమేకమవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రుద్రాక్షి వెంకన్న, చెనగోని ఇందిర చామకూరి, జాన్సీ అలకుంట్ల నాగరాజు, చైర్మన్ రుద్రాక్షి యేసు, అలకుంట్ల భూపాల్ , చాపల యాదగిరి, సుంకరబోయిన నాగరాజు, పల్లెబోయిన వెంకన్న, తిరుగుడు సత్యనారాయణ, అల్లి పిచయ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు నాయకులపై అక్రమ కేసులు

- అనుమతి ఇచ్చారు.. కేసు నమోదు చేశారు
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన పోలీసులు
- కేసులను ఉపసంహరించుకోవాలి
- కమ్యూనిస్టు నాయకుల డిమాండ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజాస్వామానికి గొడ్డలిపెట్టుగా పోలీసుల తీరు కనిపిస్తుంది. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్ర సభను సాకుగా చూపి కమ్యూనిస్టు నాయకులపై అక్రమ కేసులు బనాయించారు. ఈనెల 26న మిర్యాలగూడ వచ్చిన జన చైతన్య యాత్రకు విశేష స్పందన రావడం, సభలు మిర్యాలగూడ నుంచి సీపీఐ(ఎం) పోటీ చేయడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్ర ప్రకటించడంతో అధికార బీఆర్ఎస్ పార్టీకి మింగుడు పడడం లేదు. బైకు ర్యాలీ సభకు పోలీసులు అనుమతి ఇచ్చినప్పటికీ సభ రోడ్డుపై పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలిగించారని సాకు చూపి సీపీఐ(ఎం) రాష్ట కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పై 188, 314 సెక్షన్ల కింద టూ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి అక్రమ కేసు బనాయించారు. ఈ విషయం పత్రికల ద్వారా తెలుసుకున్న కమ్యూనిస్టు నాయకులు పోలీసుల తీరుపై భగ్గుమంటున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా అన్ని అనుమతి తీసుకొని ర్యాలీ సభ నిర్వహించుకుంటే దానిని జీర్ణించుకోలేక కొందరి అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు కమ్యూనిస్టు నాయకులపై అక్రమ కేసు ఆరోపిస్తున్నారు. కమ్యూనిస్టు నాయకులకు కేసులు కొత్తేమి కాదని, అక్రమ కేసులతో నాయకులు భయపడరని తేల్చి చెబుతున్నారు. పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కమ్యూనిస్టు నాయకులతో పాటు ప్రజా సంఘాల బాధ్యులు స్వచ్ఛంద సంస్థలు మేధావులు, పేద వర్గాల వారు డిమాండ్ చేస్తున్నారు.


PROCEEDINGS OF THE SUB DIVISIONAL POLICE OFFICER, MIRYALAGUDA

Period/Time: On 26-03-2023 from 3:00 PM to 8:00 PM

Purpose: In view of view of Jana Chaitanya Yatra

- There shall not be any provocative speeches, slogans or songs through audio
- There shall not be any obscene dances, songs and indecent performance during canvassing
- Only Box-type speakers should be used in low volume at the place of

నందికొండ మున్సిపల్ బడ్జెట్ రూ.3.77 కోట్లు

- బడ్జెట్ సమావేశానికి హాజరైన కలెక్టర్, అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్




2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.3.77 కోట్లుగా నందికొండ మున్సిపల్ బడ్జెట్‌ను మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రవేశపెట్టారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త సమక్షంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. 2023-24 ఆర్థిక సంవత్సరమునకు గాను రూ,3.77 లక్షలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అదేవిధంగా నందికొండ పురపాలక సంఘ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను టీయూఎఫ్ఐడీసీ, ఎస్డీఎఫ్ నిధులతో మొత్తం 25 కోట్లతో జరుగుతున్న పనులను, ఇతర కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ మంద రఘువీర్, కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, రమేష్ జి, మోహన్‌రావు, శిరీష మోహన్‌నాయక్, ఆదాసు నాగ రాణి, నిమ్మల ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమానికి రైతులు, కార్మికులు తరలిరావాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-పెద్దవూర



దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీకి కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందర ధరలు తగ్గిస్తానని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిమోసగించారన్నారు. వ్యవసాయ కార్మికుల పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తూ నిర్వీర్యం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 45 లక్షల 3వేల 97 కోట్ల బడ్జెట్ లో సంక్షేమ రంగాన్ని విస్మరించి కార్పొరేట్లకు దోచిపెట్టేదిగా ఉందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టే విధానాలపై, మతోన్మాద రాజకీయాలపై ప్రజలు సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రామచంద్రయ్య, సీఐటీయూ నాయకులు దొంతల నాగార్జున, పరమేష్ ఊరే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బికార్ మల్లేశ్‌పై పెట్టిన ఉపసంహరించుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) నిర్వహించిన జన చైతన్య యాత్రలో భాగంగా ఈ నెల 26 న మిర్యాలగూడ పట్టణానికి చేరుకుని ఎన్టీఆర్ కాంప్లెక్స్ దగ్గర కొద్దిమందితో బహిరంగ సభ నిర్వహించడం పెద్ద నేరమైనట్టుగా ఇక్కడున్న అధికారులు, పాలకవర్గం సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ మీద 188 314 ఐపీసీ సెక్షన్ కింద కేసు నమోదు చేయటం ప్రతిపక్షాల గొంతులు నొక్కే విధంగా ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మల్లేష్‌పై పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని తెలిపారు. లేని పక్షంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

కేసీఆర్ నాయకత్వంలోనే గ్రామాలభివృద్ధి

- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేసీఆర్ నాయకత్వంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్లో మండలంలోని క్లస్టర్ వన్ గ్రామాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామాల్లోనే సుమారు 225 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పాలించే రాష్ట్రాలలో ఈ పథకాలు అమలు అవుతున్నాయో లేదో మీ దగ్గరికి ఓటు కోసం వచ్చినప్పుడు వాళ్ళని నిలదీయాలని సూచించారు. నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి పనులు తాను చేశానని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తారని చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఉన్నత విద్యా మండలి కమిటీ సభ్యులు ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి కేసీఆర్ దేశానికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రో కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ, జొన్నలగడ్డ రంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిట్టిబాబునాయక్, నాగార్జునచారి, ఏడుకొండలు, ఆలగడప పిఎసిఎస్ చైర్మెన్ రామకృష్ణ, వెంకటేశ్వర్లు , సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, పార్టీ గ్రామ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

17 నుండి 29 వరకు బీజేపీ మతోన్మాద ప్రభుత్వం అనుసరిస్తున్న విధి విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు బృందాలుగా జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయి. నేడు హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరగనున్న జన చైతన్య యాత్ర ముగింపు సభ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానికంగా విలేకరులతో ఆయన మాట్లాడారు. బీజేపీ వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 13 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన జనచైతన్య యాత్ర ఈనెల 29న హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర ముగింపు సభ, ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ధర్నాకు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దండు రవి, ఐలయ్య, పంగ బిక్షం, బయన్న తదితరులు పాల్గొన్నారు.



హోరా హోరీగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ రోజు హోరా హోరీగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు కొనసాగుతున్నాయి. తెలంగాణ ,ఆంధ్ర రాష్ట్ర స్థాయిల పురుషుల ఇన్విటేషన్ కబడ్డీ పోటీలను కబడ్డీ క్రీడా ఆర్గనైజర్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ప్రారంభమై నిరంతరంగా డే అండ్ నైట్ కొనసాగుతున్నాయి. ఈ పోటీలను చూసేందుకు పట్టణ ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి మ్యాచ్లను తిలకిస్తున్నారు. నాగార్జున సాగర్ నియోజక వర్గంలోని పలు మండలాల నుండి అనేక మంది క్రీడాకారులు, క్రీడాభిమానులు భారీగా తరలివచ్చి క్రీడలను ఉత్తేజపరుస్తున్నారు. ఈ పోటీలలో అనేకమంది రాష్ట్రస్థాయి క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటుతున్నారు. ప్రతి మ్యాచ్ లో బెస్ట్ రైడర్కు నగదుబహుమతి, సీల్డ్ అందజే స్తున్నారు. ఈక్రీడా పోటీలకు సహకరించిన దాతలను, సీనియర్ క్రీడాకారులను శాలువాలు, సీల్డ్‌లతో సన్మానించి, కబడ్డీ క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన క్రీడాకారులకు నిర్వాహకులు భారీ వసతులు ఏర్పాటు చేశారు.



చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

అంగన్‌వాడీలో పోషణ్ పక్వాడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు. సీతారాంపురం సెక్టర్‌లోని 43 వ వార్డు అంగన్‌వాడీ మూడవ సెంటర్లో మంగళవారం పోషణ్ పక్వాడ నిర్వహించారు. పోషక పదార్థాలు చిరుధాన్యాలు ఆకుకూరలు ప్రదర్శనలో ఉంచి వాటి వల్ల కలిగే ప్రయోజనాలను గర్భిణీలు, బాలింతలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో పోషక పదార్థాలు అందిస్తున్నామని, లబ్ధిదారులు వాటిని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శబనా, షాహీన్, మెరాజ్ సుల్తానా, ఆయా రాధ బాయ్, జగదీశ్వరి, సైదమ్మ, ఆశ వర్కర్ వసంత, లబ్ధిదారులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

కంప్యూటర్ కోర్స్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణం పరిధిలో గల కిశోర బాలికల పథకం ద్వారా బాలికలకు ఉచితంగా కంప్యూటర్, డీటీపీ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ అనిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగి ఉండి పదవ తరగతి ఉత్తీర్ణులై, 15 నుండి 18 సంవత్సరాలలోపు వయస్సు గల బాలికలు సంబంధిత అర్హత గల ధ్రువపత్రాలు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్‌తో ఏప్రిల్ 12వ తేదీలోగా మహిళా ప్రాంగణం నందు హాజరై కోర్సుల్లో జాయిన్ కావాలని సూచించారు. మూడు నెలల పాటు ఇచ్చే ఉచిత కోచింగ్‌లో ఉచితంగా భోజన సదుపాయాన్ని కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7660022517, 0868224416 సంప్రదించాలని తెలిపారు.

పేపర్ లీకేజీ బాధ్యులను శిక్షించాలి


నవతెలంగాణ-మిర్యాలగూడ



పేపర్ లీకేజీ బాధలను వెంటనే శిక్షించాలని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. బీఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడో యాత్ర మంగళవారం మాడుగులపల్లి మండలంలో ఆగా మోత్కూర్ నుండి గుర్రప్పగూడెం, చిన్నగూడెం, చర్లగూడెం, భీమనపల్లి మీదుగా కలవలపాలెం, రావుల పెంట వరకు యాత్ర కొనసాగింది. ఆయా గ్రామాల్లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎంతో కాలంగా నిరుద్యోగులు కష్టపడి చదివి ఉద్యోగాలు వచ్చి వారి బతుకులు బాగుపడతానే సమయంలో పేపర్ లీకేజీ తో నిరుద్యోగుల జీవితాలు అంధకారంగా మారాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్ , డీసీసీ ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, మాడుగులపల్లి జెడ్పీటీసీ సైదులు, గ్రామ నాయకులు వెంకటరెడ్డి, అంజన్ కుమార్, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, మారయ్య, చింతకాయల సతీష్, ఎల్లయ్య, జానయ్య, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో అనారోగ్య కారణంగా మృతి చెందిన సున్నం లింగమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన లోడి అండాలు కుటుంబ సభ్యులను సోమవారం నకరికల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, కాటంసత్తయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపచేసేందుకు ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-దేవరకొండ

ఉపాధి హామీ ఉద్యోగులకు పేస్కేల్ వర్తింప చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా ఉపాధి హామీ పథకం ఉద్యోగులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఉపాధి హామీ ఉద్యోగులు, ఐకెపి ఉద్యోగుల మాదిరిగా జీవో నెంబర్ 11 ప్రకారం వర్తింపచేసిన పేస్కేలు ఉపాధి హామీలో పనిచేస్తున్న 3874 మంది ఉద్యోగులకు కూడా వర్తింపచేయాలని కోరారు. 17 సంవత్సరాల నుండి ఉపాధి హామీలు ఉద్యోగులుగా పని చేస్తున్నామని, అసెంబ్లీలో ప్రకటించిన విధంగా కాంట్రాక్టు ఉద్యోగులకు పేస్కేల్‌ని వర్తింపజేయలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఉపాధి ఉద్యోగులకు తగిన న్యాయం జరిగేలా సీఎం కేసీఆర్ దృష్టికి, ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి రాతపూర్వకంగా పంపుతామని హామినిచ్చారన్నారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లా జేఏసీ చైర్మన్ నరసింహ చారి, ఏపీఓ యూనియన్ నాయకులు రామచంద్రం, తుల్జా నాయక్, ఈసీ యూనియన్ నాయకులు కాజా జియావుల్ హుస్సేన్, సిటస్ యూనియన్ నాయకులు గిరి, శౌరి ,చంద్రయ్య, పద్మారెడ్డి ,అబ్దుల్లా, ఇద్రీస్, సాయి రతన్, రామచంద్రనాయక్ ఉన్నారు.

అధికారుల విధుల్లో ప్రజా ప్రతినిధుల జోక్యం తగదు

నవతెలంగాణ-నకిరేకల్

అధికారులు నిర్వర్తించే విధులలో ప్రజా ప్రతినిధుల జోక్యం తగదని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల పదవులు శాశ్వతం కాదని, అధికారులను ఒత్తిడిలకు గురిచేసి వారి విధులకు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆమె వెంట పంచాయతీ సెక్రటరీ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ చింతల శ్రీను యాదవ్ , మండల ఆరోగ్య అధికారులు, ఆశా వర్కర్లు, బీజీఆర్ సైన్యం యువత పాల్గొన్నారు.



మంచినీటి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) టూ టౌన్ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ భవాండ్ల పాండు కోరారు. మంగళవారం ప్రకాష్ నగర్‌లో ఎత్తుకెళ్లిన బోరు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ ప్రజల ఇబ్బందులు చూస్తూ ఉంచుకొని తాను కౌన్సిలర్‌గా ఉన్నప్పుడు ఆందోళన చేయగా మున్సిపల్ చైర్మెన్ సొంత నిధి నుండి లక్ష రూపాయలతో బోరు వేశానని తెలిపారు. ఆ బోరు ద్వారా కాలనీ ప్రజలకు మంచినీరు అందేదని చెప్పారు. తన పదవి కాలం ముగిశాక ఇటీవల కాలంలో ఆ బోరును తొలగించి వేరే వార్డులో బిగించినట్లు సమాచారం అందిందని ఆరోపించారు 50 ఇండ్లకు పైగా మంచినీరు అందించే బోరును తొలగించడం సరైనది కాదన్నారు. మున్సిపల్ అధికారులు వారం రోజుల్లోపు బోరును బిగించాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు దేశి రామ్ నాయక్, కాలనీ ప్రజలు అలివేలు, మేరీ, సైదులు, సురేందర్ చారి, వెంకన్న, పుల్లయ్య, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



కష్ట సుఖాలు పాలుపంచుకోవాడానికే ఆత్మీయ సమ్మేళనం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్

గ్రామాల్లోని మంచి చెడులు, కష్టసుఖాలు పాలు పంచుకోవడానికి ఒక వేదికగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తెలిపారు. చిట్యాల పట్టణంలో మంగళవారం బీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణాలకు నగరాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి పరుస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే కేసీఆర్‌కు అన్ని వర్గాల వారు అండగా నిలవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పని చేస్తూ పార్టీ అభివృద్ధికి, విజయానికి కృషి చేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబం ఏదో ఒక విధంగా లబ్ధి పొందుతుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుప్త వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల ఐలయ్యయాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్, జెడ్పీటీసీ సుంకరిదనమ్మ యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య,వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాంరెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ కూరెల్ల లింగస్వామీ, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మహిళా విభాగం అధ్యక్షురాలు శేశిరేఖ, మండల పార్టీ కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కార్యదర్శి జిట్టా చంద్రకాంత్, నాయకులు బిక్షం రెడ్డి, పాటి నర్సిరెడ్డి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, పందిరి గీత, చిలువేరు మౌనిక శేఖర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాలు సమగ్రమైన ప్రణాళికతో పనిచేయాలి

- ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఉన్నత విద్యాలయాలు సమగ్రమైన ప్రణాళికతో పనిచేయాలని, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ప్రణాళిక రచించాలని ఎంజీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం యూనివర్సిటీలో జరిగిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయస్థాయి ఉన్నత విద్య తీరు తెన్నులు సంస్కరణలు అధ్యయన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయస్థాయిలో జరుగుతున్న అధ్యయనంలో భాగంగా ఎన్ఐ ఈపీఏ సభ్యులు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి ఇతర అధికారులతో సమగ్ర ప్రశ్నావళిలో రూపొందించిన అంశాలను ప్రస్తావించి సమాచారాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ యూజీసీ లాంటి సంస్థల నానాటికి కుదిస్తున్న పరిమిత సహకారంతో పాటు, అధ్యాపకుల కొరత, పరీక్షా విధానాల్లో సైతం కొన్ని మార్పులు అవసరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఈపిఏ సభ్యులు డాక్టర్ గరిమ మాలిక్, డాక్టర్ జోసఫ్, విశ్వవిద్యాలయ అధికారులు ఓఎస్‌డీ ఆచార్య అల్వాల రవి, ఆడి టెల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, ఐక్యూ ఏసీ డైరెక్టర్ డాక్టర్ కౌతా శ్రీదేవి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ మిరియాల రమేష్ పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల, ఓగోడు, కడపర్తి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో 10 చదువుతున్న విద్యార్థులకు బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన పరీక్ష ప్యాడులు, పెన్నులు, స్కేలు ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి సందిప్దాలకు గురికాకుండా పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకునే విధంగా ప్రణాళిక చేసుకోవాలన్నారు. ప్రశాంతమైన ఆలోచనలతో పరీక్షలు రాసి మంచి గ్రేడులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సామ మల్లమ్మ, లోడే సాగర్, ఉపసర్పంచులు శ్రీను, అర్ధమల్లారెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, బీజీఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

మొదటి సంవత్సరం పరీక్షలో ముగ్గురు విద్యార్థుల డిబార్

- 761 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షలలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతున్న ముగ్గురు విద్యార్థులను స్పెషల్ స్క్వాడ్ అధికారులు డిబార్ చేశారు. మంగళవారం నిర్వహించిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష కోసం నల్లగొండ జిల్లా హాలియాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం కోడ్ నెంబర్ 50010 లో ఇద్దరు విద్యార్థులను, క్యాంప్ సాగర్ లో ఏర్పాటు చేసిన పరీక్ష సెంటర్ కోడ్ నెంబర్ 50040 లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన విద్యార్థిని స్పెషల్ స్క్వాడ్ అధికారులు డిబార్ చేశారు. దీంతో ఇరువురు విద్యార్థులు ఇంత వరకు రాసిన పరీక్షలు కూడా రద్దు కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షకు 15,536 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 14,775 మంది హాజరవగా 761 మంది విద్యార్థులు గైర్హాజర్ హాజరయ్యారు. అందులో 544 మంది జనవరి విద్యార్థుల ఉండగా, 217 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారు.

నలుగురికి విముక్తి కలిగించిన రూరల్ పోలీసులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి శివార్లలో బాతుల పెంపకందార్ల వారి పై రెస్క్యూ ఆపరేషన్ చేయగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన నలుగురు బాధితులను సంరక్షించడం జరిగిందని రూరల్ ఎస్సై రామూర్తి తెలిపారు. ఈ నలుగురిని మిర్యాలగూడెం పట్టణానికి చెందిన ఎలక నాగరాజు తమిళనాడు రాష్ట్రం నుంచి వీరిని గత ఐదు సంవత్సరాల క్రితం తీసుకొచ్చి పనికి తగిన వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ, డబ్బులు అడిగితే ఇవ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. అందిన సమాచారం మేరకు వీరిని సంరక్షిస్తూ తదుపరి విచారణ దర్యాప్తు కోసం తహసిల్దార్‌కు ఫిర్యాదు చేశారని తెలిపారు.ఈ మేరకు ఎలక నాగరాజు పై కేసు నమోదు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్‌టీయు ఎస్ ఐ జే గోపాల్‌రావు, లేబర్ అధికారి మంజుల, సిబ్బంది నరసింహ, మధు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
బుధవారం 29 మార్చి 2023



మట్టపల్లి దేవాలయ హుండీ ఆదాయం రూ. 05.62,220

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీ లక్ష్మీనారసింహుని దేవాలయ హుండీ ఆదాయం రూ.05,62,220 సమకూరిందని అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయకుమార్, చెన్నూరి మట్టపల్లి రావులు తెలిపారు. మంగళవారం ఫిబ్రవరి 15 2023 నుండి 27 మార్చి 2023 వరకు హుండీల ఆదాయం వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రమేశ్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన ముషం భగవాన్ అనారోగ్యంతో మరణించారు.మంగళవారం ఎమ్మెల్యే గాదరికిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు మృతుని కుటుంబసభ్యులను పరామర్శించిన సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కిలోల బియ్యం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5 వేలు, గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరి సైదులు 25 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు తండు మహేష్‌గౌడ్, నాయకులు చౌగాని యాదగిరి, నాయకులు లింగయ్య, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.





వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి పాటుపడాలి

- పలు తీర్మానాలను ఆమోదించిన పాలకవర్గం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని రైతాంగం సహాయ సహకారాలతోనే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని పాలకవర్గం అభిప్రాయపడింది.రూ.13.50కోట్ల టర్నోవర్‌తో బీ-గ్రేడ్‌లో ఉన్న పాలకీడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రైతులు మరింత సహకరిస్తే రూ.15 కోట్ల టర్నోవర్‌తో ఏ గ్రేడ్‌కు పోతామని సీఈఓ వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు.సహకార సంఘం మండలంలో ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించాలని కోరారు. చైర్మెన్ ఎర్రెడ్ల సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన మంగళవారం సమావేశమైన పాలకవర్గం పలు తీర్మానాలను ఆమోదించింది. 2,80,000తో నిర్మించిన అలింగాపురం సబ్ కార్యాలయం పహరీ నిర్మాణం చేపట్టామన్నారు.సహకార సంఘంలో వ్యవసాయ రుణాన్ని పొంది ఉన్న 1306 మంది రైతులు, రెన్యువల్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై రైతులకు అవగాహన కల్పించడానికి అన్ని గ్రామాల్లో చాటింపు వేయిస్తామని తెలిపారు. ప్రభుత్వం కల్పించే రుణమాఫీకి, వ్యవసాయ రుణం రెన్యువల్‌కు సంబంధం లేదని స్పష్టం చేశారు.సకాలంలో రెన్యువల్ చేసుకున్న రైతులకు వర్తించే 7శాతం వడ్డీలో మూడు శాతం మాఫీ వస్తుందని బ్యాంక్ అధికారులు తెలిపారు. సకాలంలో రెన్యువల్ చేసుకున్న రైతులకు వడ్డీ మాఫీ వర్తించిందని తెలిపిన వారు, మిగతావారు కూడా రెన్యువల్ చేసుకోవాలని పాలకవర్గం సూచించింది. చిరు వ్యాపారులు తీసుకున్న లోన్లను సకాలంలో తిరిగి చెల్లించాలని కోరారు.262 మార్ట్‌గేజ్ లోన్లకుగాను రూ.1.80కోట్లు బ్యాంకుకు రావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న 50 మెట్రిక్ టన్నుల స్టోరేజ్ సామర్థ్యం మండల రైతాంగానికి సరిపోనందున, మరో 200 మెట్రిక్‌టన్నుల సామర్థ్యం గోదాం నిర్మాణం కోసం ఎమ్మెల్యే ద్వారా ప్రయత్నిస్తున్నట్టు చైర్మెన్ తెలిపారు.మండలకేంద్రంలో ఉన్న సహకార సంఘం బ్యాంకులో బంగారం రుణాలు, సేవింగ్ బ్యాంక్ అకౌంట్ సౌకర్యం ఉందన్నారు.కాల పరిమితి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇతర బ్యాంకులతో పోలిస్తే వడ్డీ ఎక్కువ ఉంటుందని, స్థానిక రైతాంగం ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ పగడాల మట్టేష్, డైరెక్టర్లు బూసిపల్లి వెంకట్‌రెడ్డి, పిచ్చమ్మ, కీత శ్రీనివాస్, శంకర్‌నాయక్, మట్టారెడ్డి, మొండే శ్రీనివాస్, రైతులు ఎల్లంచెరువు జానిరెడ్డి, సన్నిధి చిన్నమట్టయ్య బ్యాంకు సిబ్బంది గురుమూర్తి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.





నూతన కోర్టు భవన నిర్మాణానికి కృషి చేస్తా

- నూతన అధ్యక్షులు జిల్లా కుమారస్వామి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా జిల్లా కుమారస్వామి,తాళ్లపెళ్లి సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం బార్ అసోసియేషన్ మెంబర్లు బార్ కౌన్సిల్ ఆదేశానుసారం ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా రమావత్ పూల్‌సింగ్, జాయింట్ సెక్రెటరీగా గుగులోత్ రాజారాం,ట్రెజరర్‌గా భానోత్ సతీష్, లైబ్రరీ సెక్రెటరీగా బానోత్ ప్రతాప్, సభ్యులుగా బాలకృష్ణ, నాగరాజులను ఏకగ్రీవంగా ఎంపిక చేశామన్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ,జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్, న్యాయవాదుల సహకారంతో నూతన కోర్టు బిల్డింగ్ నిర్మిస్తానని అన్నారు.అదేవిధంగా న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మెంబర్లు కారింగుల వెంకటేశ్వర్లు, కుంభం రణధీర్,జీలకర్ర చంద్రమౌళి, మల్లెపాక రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మండలంలో రోడ్డు ప్రమాదం

- అపస్మారక స్థితిలోకి వెళ్లిన బాధితుడు
- సీపీఆర్ ద్వారా శ్వాస అందించిన సర్పంచ్

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని గుడుగుంట్ల పాలెం గ్రామంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి ద్విచక్ర వాహనదారుడుపై బోల్తా పడింది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు అదే మండలం ఎల్లాపురం గ్రామానికి చెందిన ట్రాక్టర్, ధాన్యాన్ని తరలిస్తూ గుడుగుంట్ల పాలెం గ్రామంలోని కార్నర్‌లో ఎదురుగా వస్తున్న హనుమయ్యగూడెం నివాసి గుజ్జల భగవంతురెడ్డి (55) ప్రయాణిస్తున్న ద్విచక్ర చక్రవాహనంపై పడింది.లోడు ధాన్యం మీద పడడంతో అతను అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు.ఘటనాస్థలికి చేరుకున్న స్థానిక సర్పంచ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి బాధితునికి సీపీఆర్ విధానం ద్వారా శ్వాస అందించారు. వెంటనే 108 వాహనంలో అతన్ని హాస్పిటల్‌కు తరలించారు.సమాచారం అందుకున్న మండల పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.ట్రాక్టర్ డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నిలపడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రాలు ఏర్పాటు

సూర్యాపేట :పట్టణంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలి వేంద్రాలను ఏర్పాటు చేశామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం స్థానిక 25వ వార్డు ముత్యాలమ్మ గుడి సమీపంలో పురపాలక సంఘం ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని కౌన్సిలర్ ఆకుల కవిత లవకుశతో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. రానున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు దాహాన్ని తీర్చుటకు ఎనిమిది చౌరస్తాలలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆకుల లవకుశ, జానకిరాములు, పిడమర్తి మధు, ఎర్ర వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మెప్మా పీడీ అధికారి రమేష్‌నాయక్, బీఆర్ఎస్ కమిటీ సభ్యులు, వార్డు డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుచేయాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళ ఆరోగ్య కార్యక్రమం జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు.మంగళవారం సూర్యాపేట పట్టణంలోని కుడకుడరోడ్డులోని బస్తీ దవాఖానను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు.మహిళలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.ప్రతి మంగళవారం జిల్లాలో ఉన్న నిర్దేశించిన బస్తీ దవాఖాన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో మహిళలు తమ ఆరోగ్య సమస్యలకు సేవలు పొంది సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.దవాఖానకు వచ్చిన మహిళల ఆరోగ్యసమస్యలు తెలుసుకుని వారికి సేవలందించాలని వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు.మహిళలందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి క్యాన్సర్, బీపీ, షుగర్,గర్భాశయ వ్యాధులకు నిర్దిత సమయంలో గుర్తించి చికిత్స పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కోటాచలం, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతినెలా గ్రామసభలు కచ్చితంగా నిర్వహించాలి

- జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య

నవతెలంగాణ-పాలకవీడు

ప్రతినెలా గ్రామసభలను కచ్చితంగా నిర్వహించాలని, 100 శాతం పన్ను వసూలు చేసి, గ్రామ పంచాయతీ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పంచాయతీ కార్యదర్శు లకు సూచించారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన స్వచ్ఛ భారత్ మిషన్-2లో బాగంగా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామసంఘాల సహాయకులకు నిర్వహిస్తున్న శిక్షణా శిబిరంలో పాల్గొని మాట్లాడారు.అన్ని గ్రామాలలో బహిరంగ మల విసర్జన జరుగకుండా చూడాలన్నారు.ఇప్పటికి గ్రామాలలో మరుగుదొడ్డి లేని కుటుంబాలను గుర్తించి,వారికి వెంటనే మంజూరు చేయించాలన్నారు.మండలంలో ఈ సంవత్సరం పన్నువసూలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.వందశాతం పన్ను వసూలు చేసిన రావిపహడ్ పంచాయతీ కార్యదర్శిని అభినందించారు.మిగతా వారు కూడా ఈ నెల చివరి వరకు 100శాతం పన్ను వసూలు చేసి జమ చేయాలని కోరారు.అనంతరం మండలకేంద్రంలో పల్లె ప్రకృతివనాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.వేసవిలో చెట్లు చనిపోకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు సక్రమంగా చెల్లించాలని సూచించారు.గ్రామాలు పరిశుభ్రంగా,పచ్చదనంతో కళకళలాడేలా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ పిస్నెల్లి ఉపేందర్‌రావు, ఎంపీటీసీలఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్, ఎంపీడీఓ వెంకటచారి, పంచాయతీ అధికారి దయాకర్, సర్పంచులు చెన్నబోయిన నర్సింహ,బోగల వీరారెడ్డి, ఏపీఓ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-చివ్వెంల

విద్యార్థి జీవితంలో పదోతరగతి అత్యంత కీలకమైందని, విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సుధాకర్ పీవీసీ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహాదేవ్ అన్నారు. మంగళవారం అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుధాకర్ ఇరిగేషన్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్, సూర్యాపేట వారి సౌజన్యంతో సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న 1500 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రి కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించి మాట్లాడారు. అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాస రాంకుమార్‌రెడ్డి విద్య, వైద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో విశేష కృషి చేయడం అభినందనీయమన్నారు.విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్, పాలిటెక్నిక్,టీఎస్ఆర్‌జేసీ ప్రవేశపరీక్షలకు ఆన్‌లైన్‌లో కోచింగ్ ఇస్తున్నట్టు తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షాప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు,స్కేళ్ళు, ఎరేజర్లు, చాక్‌మార్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మెన్ యాస రాంకుమార్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణ, ఫౌండేషన్ ప్రధాన కారదర్శి పాల్వాయి వెంకన్న, సభ్యులు బత్తుల దామోదర్‌రెడ్డి, రుద్రంగి కాళిదాసు, సొల్లేటి ఉపేంద్రాచారి, ప్రతాప్, ప్రమీల, మూర్తి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఎనిమిదేండ్లుగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి ఆర్‌అండ్‌బీ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు.మంగళవారం స్థానిక కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం అనే నినాదాలతో ముందుకెళ్తుందన్నారు.రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా, రైతుబంధు, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, దళితబంధు వంటి పథకాలతో ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.అంతే కాకుండా మున్సిపాలిటీలకు, గ్రామాలకు అత్యధిక నిధులు కేటాయిస్తూ వాటి రూపురేఖలను మార్చుతుందన్నారు.నేడు గ్రామాలు కూడా పట్టణాలతో పాటు సమానంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గం రూపురేఖలను మార్చామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముడంగోపిరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, అబ్దుల్ నబి,మహిళా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



సేవా దృక్పథమే ఎస్వీ డిగ్రీ కళాశాల లక్ష్యం

నవతెలంగాణ-సూర్యాపేట

సేవా దృక్పథమే ఎస్వీ డిగ్రీ కళాశాల లక్ష్యమని కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేషులు తెలిపారు.మంగళవారం స్థానిక ఎస్వీడిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో ఆయన మాట్లాడారు.చిన్న స్థాయి ఉద్యోగంలో చేరి ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదిగి ఇతరులకు మార్గదర్శకులుగా నిలవాలని కోరారు.విద్యార్థులు కమ్యూనికేషన్ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. తమ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులందరూ విద్యార్థులు కళాశాలలో చదివి రాజకీయాలలో, సాంకేతిక రంగాలలో స్థిరపడ్డారని గుర్తు చేశారు.జాబ్ మేళాకు 600 మందికి పైగా ఉద్యోగాలు హాజరయ్యారని, విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు.అదేవిధంగా పిరామిల్ హౌసింగ్ ఫైనాన్స్ 15 హెటేరో 10 పర్ఫామెన్స్ 30 శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ 25 కంపెనీలకు ఎంపికయ్యారని తెలిపారు.అనంతరం విద్యార్థులకు నియామకపత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల మేనేజర్లు జి సుధీర్, నాగపూర్ణయ్య, నాగేంద్రబాబు, సంతోష్‌కుమార్,టాస్క్ కోఆర్డినేటర్ అశోక్‌కుమార్, ఏఈసీ కోఆర్డినేటర్ శాస్త్రి,కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఖర్జూర సాగు లాభాలు బాగు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఎడారి ప్రాంతానికే పరిమితమైన ఖర్జూర సాగు నేడు మన ప్రాంతంలో కూడా సాధ్యమేనని నిరూపించారు సూర్యా పేట జిల్లానేరేడుచర్ల పట్టణం శాంతి నగర్‌కు చెందిన బానోతు శ్రీనివాస్ నాయక్. తైవాన్ జామ, ఖర్జూర కలిపి మిశ్రమ పంటగా 1.07 గుంటల భూమిలో సాగు చేశారు.2019లో నాటిన 100 ఖర్జూర మొక్కల పంట నాలుగేండ్ల తర్వాత పిందెలు వేసి కాయలు కాయడం ప్రారంభించింది. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఖర్జూర, తైవాన్ జాములు స్థానికంగా పండించడం ఎంతో సంతోషకరంగా ఉందని శ్రీనివాస్‌నాయక్ చెప్పారు. ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేస్తున్న తైవాన్ జామ నాలుగేండ్లుగా ఏడాదికి రెండు దఫాలుగా దిగుబడి వచ్చిందనీ రైతులు ఒకే పంట సాగు చేయకుండా ఈ విధంగా పంటల వైవిధ్యీకరణ చేయడం ఎంతో ముఖ్యమని వ్యవసాయ విస్తరణ అధికారి బుడిగం నాగరాజు అన్నారు.



సబ్‌జైలులో కంటి వెలుగు కార్యక్రమం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని సబ్‌జైలులో మంగళవారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.జైలులో ఉన్న వారందరికీ కంటిపరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి మంగ్తా,హెడ్‌వాటర్ సీతయ్య, సైదులు, చంద్రశేఖర్, సైదిరెడ్డి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





బార్ అసోసియేషన్ కోదాడ అధ్యక్షునిగా దేవబత్తిని నాగార్జున ఎన్నిక

- మిగతా కార్యవర్గం అంతా ఏకగ్రీవంగా ఎన్నిక
- కోదాడ కోర్టు నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి మంగళవారం జరిగిన ఎన్నికలలో దేవబత్తిని నాగార్జున తన ప్రత్యర్థి ఎడ్లపల్లి వెంకటేశ్వర్లుపై 50 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.మొత్తం 99 ఓట్లు పోలు కాగా నాగార్జునకు 74, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లుకు 24 ఓట్లు,1 ఓటు ఎన్నికల అధికారి మంత్రి ప్రగడ రాజారామ్ చెప్పారు.కాగా కోదాడ బార్ అసోసియేషన్‌కు మిగతా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గమనర్హం. కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా గాలి శ్రీనివాస్‌నాయుడు, ప్రధాన కార్యదర్శిగా సాధు శరత్‌బాబు, జాయింట్ సెక్రెటరీగా తూములూరి సీతారామరాజు, కోశాధికారిగా షేక్ జానీపాషా, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెక్రెటరీగా అర్వపల్లి పవన్‌కుమార్,గ్రంథాలయ సెక్రెటరీగా కరీముల్లా, మహిళా కార్యదర్శిగా హేమలత, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సుల్తాని నాగరాజు, దొడ్డ శ్రీధర్, సెగ్గం వెంకటాచలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేవబత్తిని నాగార్జున బార్ విశేషం అధ్యక్షునిగా ఎన్నిక కావడం ఇది ఐదోసారి. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నాగార్జున మాట్లాడుతూ కోర్టు నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.సీనియర్ సివిల్ జడ్జి అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.తనను గెలిపించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కార్యాలయంలో రంగులు చల్లుకొని వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సీనియర్ న్యాయవాదులు ఎస్ఆర్‌కె.మూర్తి, వై.సుధాకర్‌రెడ్డి, సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, పగడాల రామచంద్రారెడ్డి , ఈదుల కృష్ణయ్య గట్ల నరసింహారావు, సిలివేరు వెంకటేశ్వర్లు తదితరులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



అరాచకాలు,ఆగడాలు మానుకోవాలి

నవతెలంగాణ-మునగాల

మండలంలోని కలకోవ గ్రామంలో అధికార పార్టీ ఆగడాలు రోజురోజుకు మితి మీరిపోతున్నాయని,వాటిని మానుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చందా చంద్రయ్య విమర్శించారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.అధికార పార్టీకి చెందిన కొంతమంది గ్రామంలో అరాచకాలు,గొడవలు సృష్టిస్తున్నారని, ఇలాంటి వ్యక్తులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మత్స్య సహకార సొసైటీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ఈనెల 27 పార్టీ ఆధ్వర్యంలో సన్మానించామన్నారు.అదే రోజు విజయోత్సవ సభ నిర్వహించినట్లు చెప్పారు. గెలుపును ,విజయోత్సవ సభను జీర్ణించుకోలేని బీఆర్ఎస్‌కు చెందిన కొంతమంది నాయకులు కావాలని సీపీఐ(ఎం) నాయకుల ఇండ్ల ముందు అరాచకాలకు దిగడం విడ్డూరంగా వుందన్నారు.అధికార పార్టీ సర్పంచ్ భర్త కొంపెల్లి వీరబాబు,ఎంపీటీసీ భర్త గన్నా నర్సింహారావు, ఇంకా కొంత మంది వ్యక్తులు కలిసి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు,పార్టీ మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి ఇండ్ల ముందు కావాలని బాంబులు పేల్చి అరాచకాలకు దిగడం శోచనీయమన్నారు.ఇలాంటి అరాచక శక్తులపై పోలీసు వారు నిష్పక్షపాతంగా వ్యవహరించి చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన దొంతగాని లక్ష్మమ్మ,ఆమె కుమారుడు మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్‌ను పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు మంగళవారం ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్ చైర్మెన్‌గా ఉన్న సమయంలో పట్టణ అభివృద్ధికి కృషి చేశాడన్నారు.ప్రస్తుతం ఆయన భార్య దొంత గాని పద్మకౌన్సిలర్‌గా పనిచేస్తూ ప్రజాసేవ చేస్తుందన్నారు.అదేవిధంగా లక్ష్మమ్మ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ఎన్నికైనందుకు వారికి పలువురు అభినందనలు తెలిపారు.హుజూర్‌నగర్ మార్కెట్ పరిధిలోని రైతుల అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తేజావత్ రవినాయక్,ఎర్రంశెట్టి పిచ్చయ్య, జడ శ్రీనివాస్, మీసాల కిరణ్, కంకణాల పుల్లయ్య, పిల్లి శ్రీను, నందిగామ సాంబయ్య కాల్వపల్లి బ్రహ్మారెడ్డి, వల్లభదాసకృష్ణ పాల్గొన్నారు.



పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ వెంకటరమణారెడ్డి అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పదవ తరగతి పరీక్షల నిర్వహణపై తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు పరీక్షా కేంద్రాల సీఎస్‌లు,డీఓల సంయుక్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్‌కాపీయింగ్ జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎంపీఓ కె.మారయ్య, ఎస్సై శివకుమార్, సీహెచ్ఓ బిచ్చునాయక్, మండలవిద్యాధికారి ఐ.శాంతయ్య ,సీఎస్‌లు,డీఓలు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
బుధవారం 29 మార్చి 2023



బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రవీందర్ రెడ్డి



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన రావుల రవీందర్ రెడ్డి, మండల కేంద్రంలో మంగళవారం ఇతర కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారు అసోసియేషన్ వృద్ధి కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకి సహకరించిన ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు పలువురు బారాసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

పలుకుటుంబాలను పరామర్శించిన బీర్ల అయిలయ్య



ఆలేరుటౌన్ :ఆలేరు పట్టణ పరిధి సాయి గూడెం లో మంగళవారం పలు కుటుంబాలను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పరామర్శించారు. ముదా పాక రేణుక ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని భీమగాని సాయిరాం, భీమగాని జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపి ఎజాజ్, లోకేష్, సంపత్, ప్రభు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజ సమస్యల పరిష్కారం కోసమే సీపీఐ(ఎం) జన చైతన్యయాత్ర



- జన చైతన్య యాత్ర సారధి ఎస్.వీరయ్య
- ఘనంగా స్వాగతం పలికిన ఎర్రదండు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసమే సీపీఐ(ఎం) జాతీయ కమిటీ పిలుపుమేరకు, రాష్ట్రవ్యాప్తంగా మూడు బృందాలుగా జనచైతన్య యాత్ర సాగుతుందని జన చైతన్య యాత్ర బృందం రథసారధి ఎస్.వీరయ్య అన్నారు. జనచైతన్య యాత్ర మంగళవారం ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు, పట్టణ ప్రజలు, ప్రజా సంఘాలు, సీపీఐ ,ఇతర పార్టీ నాయకులు ఘనంగా యాత్రబృందం సభ్యులకు ఘనంగా స్వాగతం పలికారు. మహాత్మా గాంధీ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి యాత్ర బృందం నివాళులర్పించారు. 200 మోటార్ సైకిళ్లపై పట్టణంలో వైయస్సార్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్రజెండాలు పట్టణమంతా రెపరెపలాడాయి. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ సీపీఐ(ఎం) చేపట్టిన జనచైతన్య యాత్ర ఎన్నికల యాత్ర కాదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న యాత్ర అన్నారు. బీజేపీ తొమ్మిదేండ్ల పాలనలో ప్రజా సమస్యలు జటిలంగా మారాయన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజలపై మరింత భారం మోపబడింది అన్నారు. మహిళలకు భద్రత కరువైందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆదాని, అంబానీలకు మాత్రమే రాయితీలు ఇస్తూ, ప్రజలపై పన్నుల భారం మోపుతోందని చెప్పారు. ప్రపంచ చరిత్రలోనే కానీ, విని ఎరుగని రీతిలో రైతులు దేశ రాజధాని ఢిల్లీని చుట్టూ ముట్టి రైతు సమస్యలపై ఆందోళన చేశారని గుర్తు చేశారు. ప్రజల మధ్య మతపరమైన చిచ్చు పెట్టి, భావోద్వేగాలని రెచ్చగొట్టి బీజేపీ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందన్నారు. బీజేపీ విధానాలను ప్రజలకు తెలియజేసేందుకే బస్సు యాత్ర చేపట్టిందన్నారు. గంగానది ప్రక్షాళనకు రూ.20వేల కోట్లు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాలో గత ఎన్నికల హామీలో భాగంగా , గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం, మూసీ ప్రక్షాళన చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 10,000 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని బీబీనగర్ వద్ద నిర్మాణం చేసిన నిమ్స్ ను, ఎయిమ్స్ గా మార్చి ప్రజలకు సంపూర్ణ వైద్యం అందించడం లేదని, వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. బీజేపీ ఎన్నికల హామీ హైదరాబాదు నుండి రాయగిరి వరకు వెంటనే ఎంఎంటీఎస్ ప్రారంభించాలని ,నిధులు కేంద్రం మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 50 కేంద్రాల్లో భూ పోరాటాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. 2022 డిసెంబర్ 31వ తేదీ వరకు దేశంలో ఇల్లు లేని మనిషి లేకుండా చేస్తామన్న నరేంద్ర మోడీ వాగ్దానం వెంటనే అమలు చేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ఏ ప్రకారం గౌరవంగా జీవించే హక్కు ఉందని, ఆ హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. మరో హామీ అయినా, నిర్బంధ ఉచిత విద్య దేశవ్యాప్తంగా హమాలు చేయాలని కోరారు. జన చైతన్య బస్సు యాత్ర విజయవంతని కృషిచేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. బస్సు యాత్ర బృందం సభ్యులు ,ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఫైళ్ల ఆశయ , జయలక్ష్మి , టీ. స్కైలాబాబు, లెల్లల బాలకృష్ణ, జగదీశ్‌లను శాలువా పూలమాలలతో పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. అనంతరం భువనగిరి సభా స్థలం వరకు 200 బైకులతో పార్టీ శ్రేణులు బస్సు యాత్ర బృందంతో కలిసి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి



వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, ఈ కార్యక్రమంలో జిల్లా రూట్ మ్యాప్ ఇన్‌చార్జి అనగంటి వెంకటేష్, బస్సు రూట్ మేనేజర్ బెల్లంకొండ వెంకటేష్,పట్టణ, మండల కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్, దుపటి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు మొరుగాడి రమేష్, జూకంటి పౌల్ ,మొరిగాడి చంద్రశేఖర్, తాళ్లపల్లి గణేష్ ,బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, ఘనగాని మల్లేష్, బుగ్గ నవీన్, చెన్నా రాజేష్, కాసుల నరేష్, ఎలుగల శివ, మంగ అరవింద్, వడ్డేమాన్ బాలరాజు, భువనగిరి గణేష్, వడ్డేమాన్ విప్లవ్, నల్ల మాస తులసయ్య, వాలి, పరశురాం,మొరిగాడి అశోక్,మిట్ట శంకరయ్య,సంగీ రాజు, మేకల బాలరాజు , భాస్కర్, ప్రశాంత్, బుగ్గ ప్రవీణ్,దయాకర్ సిపిఐఎం తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మద్దతు

సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర బృందానికి మండల కేంద్రంలో మంగళవారం సీపీఐ మద్దతు తెలుపుతూ నాయకులు ఘన స్వాగతం పలికారు. బృంద సారథి వీరయ్యకు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, అయిలి సత్తయ్య , కొల్లు రాజయ్య, చౌడబోయిన కనకయ్య, నాయకులు బొడ్డు ఆంజనేయులు, సిహెచ్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రకు స్వాగతం పలికిన సీపీఐ నాయకులు

భువనగిరి రూరల్ :రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం భువనగిరికి వచ్చిన బస్సు యాత్రకు నాయకత్వం వహిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య కు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకత్వం స్వాగతం పలికారు. పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర ఎస్ వీరయ్యకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్



పూలమాలవేసి స్వాగతం పలికారు. వామపక్షాల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదం మారుమోగింది ఉత్సాహపూరిత వాతావరణం కలిగింది. ఈ యాత్రకు స్వాగతం పలికిన వారిలో ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్రాపుల అభిలాష్, సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేశం ఉన్నారు.

సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులుకు గొర్రె పిల్లను బహుకరించిన జీఎంపీఎస్ జిల్లా కమిటీ బృందం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతోన్మాదం ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర బృందానికి జీఎంపీఎస్ జిల్లా కమిటీ పక్షాన రైల్వే స్టేషన్ వద్ద గొర్రెల కాపరులు గొంగడి భుజాన ధరించి వేషధారణతో ఘన



స్వాగతం పలికారు. రైల్వే స్టేషన్ నుండి సీపీఐ(ఎం) కార్యాలయం వరకు జరిగిన ప్రజా ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు గారికి గొంగడి,గొర్రె పిల్లను బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకందారుల ప్రధాన సమస్యలైన మేత నీళ్ల వైద్యం బీమా ఎక్స్‌గ్రేషియా సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలకు సిపిఎం పార్టీ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దయ్యాల నరసింహ మద్దెపురం రాజు సహాయ కార్యదర్శిలు ఎల్లముల సత్యనారాయణ, కొండె శ్రీశైలం ఉపాధ్యక్షులు బుగ్గ చంద్రమౌళి, మద్దెపురం బాల నరసింహ,తంగేళ్ల చంద్రయ్య, పాక జహంగీర్, స్వామి, బుగ్గ నవీన్ పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం...

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ముందుకు వస్తున్న స్వచ్ఛంద సంస్థలు, దాతల సేవలు అభినందనీయమని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం యువ అన్ స్టాపబుల్, స్పందన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రాయగిరి ప్రభుత్వ పాఠశాలలో రూ.11 లక్షలతో చేసిన అభివృద్ధి పనులలో భాగంగా డిజిటల్ క్లాస్ రూమును కలెక్టర్ ప్రారంభించారు. పాఠశాలలో బాల బాలికలకు ప్రత్యేకంగా టాయిలెట్స్, డైనింగ్ షెడ్, వాష్ ఏరియా నల్లాల ఏర్పాటు, లైబ్రరీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువ అన్ స్టాపబుల్, స్పందన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థలు జిల్లాలో రూ.86 లక్షలతో 6 ప్రభుత్వ పాఠశాలలు రాయగిరి, చొల్లేరు, ముత్తిరెడ్డిగూడెం అనంతారం, హన్మాపురి, భువనగిరి పాఠశాలు, 2 ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నందుకు యువ, స్పందన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి ఆండాలు, యువ అన్ స్టాపబుల్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్లు ఆశిష్ పటేల్, సచిన్ యాదవ్, మహమ్మద్ హుస్సేన్, స్పందన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ వైస్ ప్రెసిడెంట్ తమ్మినేని అమర్నాథ్, రాయగిరి ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ రంగయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం, బలగం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

నవతెలంగాణ - రాజాపేట



కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలం, బలగమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ,మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. మంగళవారం మండలంలోని రఘునాథపురం క్లస్టర్ లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలు ప్రభుత్వ విప్‌కు డప్పు చప్పులతో స్వాగతం పలికారు. ఆమె గ్రామస్తులతో కలిసి భోనం ఎత్తి ర్యాలీగా సమావేశం ఏర్పాటు చేసిన ప్రయివేటు రిసార్ట్స్ వరకు వచ్చారు. గ్రామస్తులు ఆమెను గజ మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం భారత దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత కేసిఆర్కే దక్కిందని తెలియజేశారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాలేశ్వరం ప్రాజెక్టు, మల్లన్నసాగర్ ,కొండపోచమ్మ లాంటి అనేక ప్రాజెక్టులు చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్టు ,ఆసరా పెన్షన్లు రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు, రైతు బీమా, రైతు బంధు, దళిత బంధు రైతు వేదికలు ,పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు వంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు చేరువయ్యారని తెలియజేశారు. భారత దేశంలో బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కవితను ఈడి, సీబీఐ లాంటి రూపంలో వేధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్లు గాల్ రెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి ,ఎంపీపీ బాలమణి ,మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, సుమలత ,ముకుంద రెడ్డి ,నాయకులు తుంగ బాలు, సంధిలా భాస్కర్ గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, కటకం స్వామి, మహేందర్ , రాపోలు కవిత ,మోత్కుపల్లి ప్రవీణ్, మోత్కుపల్లి నవీన్, అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధ్యక్ష ,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పరిజ్ఞానంతో రసాయన వ్యర్థాలు శుద్ధి



నవతెలంగాణ- చౌటుప్పల్ రూరల్

పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా పరిశ్రమ నుండి వచ్చే వ్యర్ధ రసాయనాలను అత్యాధునిక టెక్నాలజీతో శుద్ధి చేయడం జరుగుతుందని దివిస్ పరిశ్రమ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ తెలిపారు.దివిస్ పరిశ్రమలో భద్రత మాసోత్సవాల సందర్భంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమలో వ్యర్థ రసాయనాలు శుద్ధి చేసే ప్లాంటును, శుద్ధి చేసే తీరును వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీతో ఈటీపి ప్లాంట్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. పరిశ్రమ నెలకొల్పిన కాలంలో వ్యర్ధ రసాయనాల శుద్ధి కోసం టెక్నాలజీ లేకపోవడంతో కొంత ఇబ్బంది జరిగిందని అన్నారు. శుద్ధి చేసిన జలాలతో పరిశ్రమలోనే మొక్కలకు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ట్రీట్మెంట్ ప్లాంట్ మేనేజర్ రాఘవేంద్రరావు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ శివప్రసాద్, సేఫ్టీ డిపార్ట్మెంట్ అధికారులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

వ్రత మండపం అడ్డ @ 80 లక్షలు

- సీల్డ్ టెండర్లు దక్కించుకున్న రజిత
- వెహికిల్ సెంట్రల్ పార్కింగ్‌కు రూ.కోటీ 89 లక్షలు
- చెప్పుల స్టాండ్ కు రూ.57 లక్షలు

యాదగిరిగుట్ట:యాదగిరి గుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం దుకాణాలకు,చెప్పుల స్టాండ్ కు, పార్కింగ్ తో పాటు మరికొన్ని షాపులకు ఓపెన్,సీల్డ్ టెండర్లు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన సత్యనారాయణ వ్రథ మండపాల వద్ద పూలు పండ్లు అమ్ముకునేందుకు ఒక అడ్డాను ఏర్పాటు చేసి దానికి టెండర్లు చేపట్టారు. ఆ ఒక్క అడ్డానే ఏడాదికి రూ.80 లక్షలకు జి.రజిత అనే మహిళ సీల్డ్ టెండర్ వేసి దక్కించుకుంది. దేవస్థానం అధికారులు వ్రత మండపం అడ్డా పాటను ఒక లక్ష రూపాయల నుండే ప్రారంభించిన రూ.80 లక్షలకు ఫైనల్ కావడంతో టెండర్ దారులు,అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు . కొండ కింద సెంట్రల్ పార్కింగ్‌ను రూ.కోటీ 89 లక్షలకు రామేశ్వరం మ్యాన్ పవర్ కంపెనీ దక్కించుతుంది. దీంతోపాటు కొండ పైన పాదరక్షలు భద్రపరుచుకునే చెప్పుల స్టాండ్‌ను రూ.57 లక్షలా 30 వేలకు కే.నరేష్ అనే వ్యక్తి దక్కించుకున్నారు. ఆలయ నిర్మాణం అనంతరం దేవస్థానం అధికారులు నిర్వహిస్తున్న టెండర్ల ద్వారా ఇప్పటికే దేవస్థానానికి భారీ ఆదాయం సమకూరింది.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ -ఆలేరు రూరల్

ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన జూకంటి లింగంకు రూ. 60 వేల సీఎం రిలీఫ్ పండు చెక్కులను ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ ఉప సర్పంచ్ నీలా రామన్న మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లలిత నాయకులు వెంకటేశ్వర్లు, రమేష్,శ్రీనివాస్ రెడ్డి ,కేశవులు, సిద్దులు ,,శ్రావణ్ ఆశయ, అశోక్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No. 320 OF 2022

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Br.Miryalaguda,Represented by its Foreman / Branch Manager
.....Disputant
AND
G.Krishnaiah & others ....Opponents.

To,
01. Mr.Ganapuram Krishnaiah, S/o Bixam Age:49 years, Occ: Prop:SriVenkateswara Hole Bricks, Damara Cherla, R/o H.No.1-65/1, Old Ramalayam, Damara Cherla town and mandal of Nalgonda District.
02. Mr. Bandi Venkateswarlu S/o Krishnaiah, Age: 45 years, Occ:LIC Agent, R/o H.No.4-31, Adavidevula pally road, Anjan Pally village, Tripuraram Mandal of Nalgonda District.
03. Mr.Ganapurapu Venkata Prasad S/o Venkateswarlu Age: 37 years, Occ: Asst. Officer, Penna Cement Industries Ltd, Ganesh Pahad, R/o H.No.7-154, Post Office road, Damara Cherla town and mandal of Nalgonda district.
04. Mr.Ganapurapu Venkateswarlu S/o Krishnaiah, Age: 29 years, Occ: Project Co-Ordinator, Zonta Technologies Pvt Ltd, Soamajiguda, R/o H.No.1-65/1, Old Ramalayam, Damara Cherla town and mandal of Nalgonda district.

Whereas the above named disputant filed the above dispute for Rs.1,19,020-00 against all the Opponents for non payment of Subscription U/s.Chit Fund Acts, 1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 10-04-2023 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as experte.

"By order of the Dy.Registrar of Chits/Arbitrator"

Sd/-
Dy. Registrar of Chits/Arbitrator
Nalgonda. District Registrar Office
Muncipal Complex, Nalgonda.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Pappula Yellamma,W/o. Venkanna, R/o. Ratna varam Village of Nadigudem Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office with in one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 1-10-89 to an extent of 118 Sq.yards sit uated at Ward No.1, Block No.10, Ambedkar Nagar Area, within the limits of Suryapet Municipality, Suryapet District and bounded by:-
North: House of Aakaram Yadagiri
South: House of Kamalla Veeralaxmi
East: 20 Feet Road
West: House of Aakarapu Someshwar

M.ESHWAR KUMAR
Advocate,
MRO Office Road,Suryapet.
Cell:9848198660.

ఎరువుల సమస్య తలెత్తకుండా చర్యలు



ఆలేరుటౌన్ :ఆలేరు పీఏసీఎస్ పరిధిలోని రైతులకు ఎరువుల సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని చైర్మెన్ మొగలగాని మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పిఏసిఎస్ కార్యాలయం ఆవరణలో డైరెక్టర్లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాలలో క్రాఫ్ లోన్, బార్ల లోన్లు, వ్యక్తిగత లోన్లు, సొసైటీలకు లోన్లు ఒక కోటి 60 లక్షలు పంపిణీ చేశామన్నారు. శ రాజిపేట లో సొసైటీ తరఫున దాదాపు కోటి రూపాయల విలువైన భూమి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇక్కుర్తి , కొలనుపాక లో సొసైటీ భూములు పరిరక్షించామన్నారు. ఆలేరు పిఏసిఎస్ తో పాటు, కొల్లూరు, ఇ క్కుర్తి లలో ఫర్టిలైజర్ షాప్ లో ఏర్పాటు, కొలను పాక రైతు సంఘం ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2021, 22 సంవత్సరాల గాను ధాన్యం కొనుగోలు ద్వారా సొసైటీకి దాదాపు 49 లక్షల రూపాయల పైచీలుకు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గదపాక నాగరాజు, పిఏసిఎస్ సీఈవో ఇందూరి వెంకటరెడ్డి, డైరెక్టర్లు కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, ఆరె మల్లేశం, బిక్షపతి, సభ్యులు మామిడాల అంజయ్య, లక్ష్మి ,బాపురెడ్డి, సురేందర్ రెడ్డి,జూకంటి ఉప్పలయ్య, కుండే.సంపత్, వస్పర్ బాలయ్య సిబ్బంది పాల్గొన్నారు.

సత్యాగ్రహ సంకల్ప దీక్ష

నవతెలంగాణ -ఆలేరురూరల్/ఆలేరుటౌన్



రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యతాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరాజు ఆధ్వర్యంలో సత్యాగ్రహ సంకల్ప దీక్ష కార్యక్రమం మంగళవారం చేపట్టారు .ముం దుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శులు ఉపేందర్ రెడ్డి ,బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భావి ప్రధాని కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ అనారత రేటు వేసి ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బంద్రు శోభారాణి ,మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి ,మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్, టౌన్ అధ్యక్షుడు ఎజాజు ,గుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్ ,యువజన విభాగం మండల అధ్యక్షుడు లోకేష్ ,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సుంకరి విక్రమ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, శ్రీపాల్ రెడ్డి ,శ్రీనివాసు, కృష్ణమూర్తి ,విజేందర్ రెడ్డి ,అంజయ్య, వెంకటేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

ఆరాచకాలకు పాల్పడుతున్న పాలకులు



సంస్థాన్‌నారాయణపురం:దేశంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు అరాచక పాలన చేస్తున్నాయని టీపీసీసీ కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేస్తున్న అరాచకాలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడపగడపకు వివరించేందుకు సిద్ధమవుతుందన్నారు. పాలక పార్టీలు ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదానికి కట్టబెట్టిన అక్రమ ఆస్తుల చిట్టాను బట్ట బయలు చేస్తారనే భయంతో కాంగ్రెస్ అధినాయకులు రాహుల్ గాంధీని పార్లమెంటు నుండి సస్పెండ్ చేయడం, అక్రమ కేసులు బనాయించడం నియంత పాలనకు నిదర్శనన్నారు. దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర రాహుల్ గాంధీ కుటుంబానికి ఉందన్నారు. కార్యకర్తల మంత రాహుల్ గాంధీ వెంటే ఉంటామన్నారు.ఉప ఎన్నికల ముందు నియోజకవర్గాన్ని దత్తత తీసుకున్న కేటీఆర్ తిరిగి మళ్ళీ చూడకపోవడం శోచనీయమన్నారు. మర్రిగూడ-మాల్ రోడ్డు అసంపూర్తిగా ఉండడంతో రోడ్డు ప్రమాదానికి గురైన నలుగురు మృతి చెందారన్నారు. అసంపూర్తి రోడ్లను పూర్తి చేయాలన్నారు. మద్దతు ధర లేక పత్తి రైతులు పండించిన పత్తిని ఇళ్లలోనే పెట్టుకొని ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వరంగల్ డిక్లేషన్ లో ప్రకటించిన హామీలన్నీ అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాసమల్ల యాదయ్య, ఎండి.అక్బర్ అలీ, ఏపూరి సతీష్, చిలువేరు కృష్ణ, వత్తిపల్లి యాదయ్య మీనుగు గోపాలు, జక్కిడి చంద్రారెడ్డి, ఎండి.ముస్తఫా, ఎండి.ఈసా ఖాన్, చిలువేరు రమేష్, చిలువేరు బిక్షమయ్య పాల్గొన్నారు.

మిషన్ భగీరథ మంచినీరు... నేలపాలు

నవతెలంగాణ- రామన్నపేట



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ మంగళవారం సాయంత్రం లీకై మంచినీరు ప్రవహిస్తోంది. మండలంలో పక్షం లేదా నెల రోజులలో ఏదో ఒక చోట మిషన్ భగీరథ పైపులైను పగిలిపోవడమో, గేట్ వాల్ వద్ద లీక్ అవ్వడం జరుగుతూనే ఉంది. ఈ రెండు నెలల కాలంలో బస్టాండ్ సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద, అంబేద్కర్ చౌరస్తాలోని సత్తయ్య ఇంటి వద్ద, పెద్దమోరి సమీపంలో, లోతుకుంట క్రింది భాగంలో పళ్ళుమార్లు పైప్ లైన్ లీకేజీ అయ్యింది. పోలీస్ స్టేషన్ సమీపంలోని ప్రాంతంలో ఇప్పటికే ఐదుసార్లు పైప్‌లైన్ లీక్ అయి నీరు ఏరై పారుతూ వృథా అయ్యింది. మరమ్మతులు చేసిన అది అంతంత మాత్రమే ఉంటుంది. మిషన్ భగీరథ పైప్ లైన్ ఆశాంతం లోక భూయిష్టం, నాణ్యత లోపం కనిపిస్తోంది. కొన్నిచోట్ల ఇప్పటికే భూమిలోనుండి వేసిన ప్లాస్టిక్ పైప్‌లైన్ అక్కడక్కడ నేలపై తేలి కనిపిస్తోంది. దాని పైనుండి ఏ వాహనం పోయినా, అక్కడ ఎవరైనా చిన్న మంట లాంటిది పెట్టిన పైప్లైన్ ధ్వంసం కావడం ఖాయం. పట్టించుకునే నాధుడే లేడు.... సమస్యను గుర్తించి వెలుగెత్తి చాటితే నిందరోపణలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా ఆ శాఖ ప్రభుత్వ అధికారులు స్పందించి ఎక్కడ పైపులైన్ బలహీనంగా ఉందో గుర్తించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నర్సమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వేముల



నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉల్లే నర్సమ్మ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పావిరాల ఐలయ్య ను పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

ఆయిల్ ఫామ్‌ను సాగు చేయాలి



సంస్థాన్ నారాయణపురం:ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు ఆసక్తి చూపాలని సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, వ్యవసాయ అధికారిని జే.ఉమారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఒక మొక్కకి రూ.193 లు ఉండగా రైతులకు కేవలం రూ.20 లకు మాత్రమే ఇస్తారన్నారు. అంతర పంటలకు గాను ఒక సంవత్సరానికి ఒక ఎకరానికి రూ.4200 చొప్పున నాలుగు యేండ్ల వరకు రైతు ఖాతాలో జమ చేస్తారన్నారు.బిందు సేద్యం సబ్సిడీ ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన రైతులకు 100శాతం,బీసీ రైతులకు 90శాతం,ఓసి రైతులకు 80శాతం రాయితీపై ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బీ.గాలయ్య, మండల ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పీ. శంకరయ్య,గ్రామ ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జక్కిడి.యాది రెడ్డి,ఉద్యాన శాఖ అధికారి కే. కవిత,ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ కే.హరీష్ వ్యవసాయ విస్తరణ అధికారులు వి.కీర్తన, కే.రవితేజ,జి.సోమప్ప, రైతులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

నవతెలంగాణ-గుండాల



ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాల అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం జాతీయ పురస్కారాల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న గంగాపురం సర్పంచ్ దార సైదులు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలువుగా ఆమె శాలువా,మెమొంటోతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రజాప్రతినిధులపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళలా ప్రజల వెంటే ఉంటూ గ్రామాలను అభివృద్ధి వైపు తీసుకెళ్ళినప్పుడే ప్రజల నుండి ఆదరణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చిందం ప్రకాష్,మండల యూత్ అధ్యక్షుడు అట్ల రంజిత్ రెడ్డి నాయకులు గడ్డమీది మహోదయ గౌడ్,మొగిలిపాక రవి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలయ్యకు పరామర్శ

నవతెలంగాణ -ఆలేరురూరల్



ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దాసి ఉప్పలయ్య అనారోగ్యంతో ఉండగా వారి నివాసంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్లా ఐలయ్య మంగళవారం కలిసి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్ ,మండల అధ్యక్షులు కోన్రాజు వెంకటేశ్వర రాజు , టౌన్ అధ్యక్షులు ఎజాజు, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు సన్మానం

నవతెలంగాణ- భువనగిరి రూరల్



యువ అన్ స్టాపబుల్, స్పందన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో అభివృద్ధి, మౌలిక వసతులు ఏర్పాటు చేయడం పట్ల అభినందిస్తూ యాదాద్రి భువనగిర్లి కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం తన కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో యువ అన్ స్టాపబుల్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్లు ఆశిష్ పటేల్, సచిన్ యాదవ్, మహమ్మద్ హస్సేన్, స్పందన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ వైస్ ప్రెసిడెంట్ తమ్మినేని అమర్నాథ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్ విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి ఆండాలు, రాయగిరి ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ రంగయ్యలు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో గొంగిడి పూజలు

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు గొంగుల సునీత సోమవారం కార్యకర్తలతో కలిసి పూజలు నిర్వహించారు. వేద పండితులు కుంకుమార్చన అష్టోత్తర పూజలు నిర్వహించారు. ప్రజలు ఎల్లవేళలా సుఖశాంతులతో ఉండాలని ప్రభుత్వ విప్పు భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ గోపగాని బాలమణి ఎంపిటిసి రాపోలు కవిత ,స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, పల్లె సంతోష్, జానకి రాములు ,కొండం రాజు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- రామన్నపేట

కంటి సమస్యలను అధిగమించి, కంటి చూపును మెరుగుపరచుకోవడం కోసం గ్రామస్తులు ప్రభుత్వం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చిల్లర కైలాసం కోరారు. మంగళవారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కన్ను అత్యంత ప్రధానమైనదని దాన్ని కాపాడుకోవడం కోసం కంచి వెలుగు శిబిరాన్ని సందర్శించాలన్నారు. మునిపంపుల పిహెచ్సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో డా. అశ్విని కుమార్, క్యాంప్ వైద్యాధికారి డా. చాందశ్విని, ఉప సర్పంచ్ గండికోట ఆంజనేయులు, పంచాయతీ సెక్రెటరీ పావని, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామస్తులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారంపై అవగాహన పెంపొందించుకోవాలి



నవతెలంగాణ -రామన్నపేట

విద్యార్థినులు పౌష్టికాహారం పై అవగాహన కల్గి ఉండాలని ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ కటేపల్లి సిద్దమ్మ యాదయ్య గౌడ్ సూచించారు. మంగళవారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 8, 9 తరగతి విద్యార్థినిలకు పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులకు పోషణ పక్షం కార్యక్రమం భాగంగా మిలెట్స్, రక్తహీనత, చిరుధాన్యాల పై అవగాహన కల్పించారు. విద్యార్థినులు పౌష్టికాహారం తిసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈసందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈపోటిలో గెలుపొందిన వారికి గ్రామ సర్పంచ్ కటేపల్లి సిద్దమ్మ యాదయ్య గౌడ్ బహుమతులు అందజేశారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ హేమలత మాట్లాడుతూ విద్యార్థినులు చిరుధాన్యాలు, పండ్లు, ఆకుకూరలు పౌష్టికాహారం తిసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆమె అన్నారు. పోషకలు కల్గి ఉన్నా జోన్నలు, రాగులు, సజ్జలు లాంటి ఆహారాన్ని తిసుకొవాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఎన్ఎం అరుంధతి, అంగాన్ వాడీ టీచర్లు బి సుజాత, ఎంరేణుక, కే మంజుల, టి సావిత్రీ , ఆశావర్కర్లు, బి వసంత, ఎం శ్యామల, టి వరలక్ష్మి, బాలమణీ, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : పాఠశాల లలో చిరుధాన్యాలు నాటి వాటి నుండి వచ్చే ఆకుకూరలు గర్భిణీ స్త్రీల తిన్నట్లయితే పౌష్టికాహారంతో బలం చేకూరుతుందని సీడీపీఓ చంద్రకళ అన్నారు .మంగళవారం మండలంలోని టంగుటూరు గ్రామంలో పోషణ పథకం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆకుకూరలు లడ్లు గుడ్లు అధికంగా తిన్నట్లయితే తల్లులు పౌష్టికంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర ఆండాలు, ఎంపీ ఓ సలీం ,అంగన్వాడి టీచర్లు వెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు తరలిన వలిగొండ మండల ఎర్ర దళం



నవతెలంగాణ- వలిగొండ రూరల్

సీపీఐ(ఎం) తెలంగాణరాష్ట్ర కమిటీ చేపట్టిన జన చైతన్య యాత్ర భువనగిరి జిల్లా కేంద్రంకి రావడంతో వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో అమరజీవి వేముల మహేందర్ గారి స్తూపం వద్ద జ్యోతితో నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, కొమ్మిడి లక్ష్మారెడ్డి మాట్లాడారు. . ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, వాకిటి వెంకటరెడ్డి, బిక్షపతి, మారబోయిన నరసింహ,వేముల నాగరాజు, బుగ్గ శ్రీనివాస్, వరికుప్పల శంకరయ్య, సత్య రెడ్డి, సత్తిరెడ్డి, వరికుప్పల యాదయ్య, బొడ్డు రాములు, వేముల ఆనందు, వేముల చంద్రయ్య ,ముత్యాలు, వడ్డేమాన్ యాదయ్య, వరికుప్పల నరసింహ, వేముల జ్యోతిబాసు, వడ్డెమాను మధు, వేముల జైపాల్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండాల:కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ చేపట్టిన జన చైతన్య యాత్ర మంగళవారం ఆలేరు నుండి భువనగిరి వరకు కొనసాగింది.ఈ యాత్రకు గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో గుండాల నుండి బైక్ ర్యాలీతో వెళ్లి ఆలేరు



జీడికల్లు క్రాస్ రోడ్ వద్ద యాత్ర బృందం నాయకులకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మద్దెపురం రాజు,మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,మాజీ ఉపసర్పంచ్ అంజయ్య,ఎండీ ఖలీల్,బాలయ్య,భిక్షం,సోమయ్య, సైదులు,యాకన్నమహేష్ తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టాలని మహిళల వినతి

తుర్కపల్లి:పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని తుర్కపల్లి మండల కేంద్రాన్ని చెందిన మహిళలు పోస్ట్ కార్డుల ద్వారా ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో మహిళలు పోస్ట్ కార్డు లపై సంతకాలు సేకరించి పోస్ట్ బాక్స్‌లో వేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసీలు బో రెడ్డి వనజ హనుమంత రెడ్డి ,పలుగుల నవీన్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు ,సర్పంచ్ నాంసాన్ సత్యనారాయణ ,పిఎసిఎస్ డైరెక్టర్లు, బిఆర్ఎస్ సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ ,మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, మహిళలు ,నాయకులు, ,కార్యకర్తలు పాల్గొన్నారు

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన నాయకులు

ఆలేరుటౌన్ : ఆలేరు నియోజకవర్గంలోని , రఘునాథపు రంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సభ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన ర్యాలీకి ఆలేరు పట్టణం నుండి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో నాయకులు పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్ ఉన్నారు.

సహకార సంఘం సేవలు మరింత విస్తృతం

- అందరి సహకారంతోనే ఆర్థిక అభివృద్ధి
- పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి
- అర్థ వార్షిక సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ -రామన్నపేట



స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం సేవలను రైతుల కోసం మరింత విస్తృతం చేస్తామని పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అర్ధ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్ళ క్రితం వరకు నష్టాలలో నడిచిన వ్యవసాయ సహకార సంఘం రైతుల, ప్రజాప్రతినిధుల, సిబ్బంది అందరి సహకారంతో లాభాల బాటలో ఉందన్నారు. మూడు కోట్ల వరకు పంట రుణాలు ఇచ్చామన్నారు. సుదీర్ఘకాలంగా కొన్ని రుణాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని రాబట్టుటకు అందరి సహకారాన్ని కోరుతున్నామన్నారు రైతులు కూడా చెల్లించి తిరిగి మళ్లీ రుణాలు తీసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా 17 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నామన్నారు .మరిన్ని సెంటర్లు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో జంగారెడ్డి, డైరెక్టర్లు కన్నె కంటి వెంకటేశ్వర చారి, కొండల్ రెడ్డి, కొమ్ము అంజమ్మ, పిట్ట రామిరెడ్డి, నాగు అంజయ్య, పాశం రామ్, నక్క యాదయ్య, రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు గుత్త నరసింహారెడ్డి, రేఖ యాదయ్య, ఎంపీటీసీలు గోరిగే నరసింహ, దోమల సతీష్, బండ దామోదర్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ కంటే అపరాధ వడ్డే ఎక్కువ

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తీసుకున్న అప్పుపై వడ్డీ కంటే అపరాధ రుసుమే ఎక్కువగా ఉందని దీంతో రైతులు సకాలంలో కట్టలేకపోతున్నారని పీఏసీఎస్ డైరెక్టర్ పిట్ట రామ్ రెడ్డి అన్నారు. వ్యవసాయ సహకార సంఘం అర్థవర్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని అపరాధ వడ్డీని కట్టలేరని, దీని మాఫీ చేయడానికి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. వడ్డీ రూపాయి ఉంటే అపరాధ వడ్డీ 10 రూపాయలుగా ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని మాఫీ చేస్తున్నాం అని చెప్తున్న ప్రభుత్వం అపరాధ వడ్డీ మాఫీకి కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.

'కంటివెలుగు' దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-చివ్వెంల

కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని చివ్వెంల పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధార్‌రావు, సర్పంచ్ బొయిల్ల కృష్ణ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని చందుపట్ల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివరాత్రి కృష్ణ, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శిగ వీరస్వామి, శ్రీను, కలగాని వెంకన్న, గుద్దేటి చిన్న వెంకన్న, పిల్లి శ్రీను, వార్డు మెంబర్లు, వైద్యాధికారులు ఆశాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్యాపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో నూతన వెలుగులు నింపుతుందని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని రామారం గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటగండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ సుమతి నాగరాజు, ఉపసర్పంచ్ మల్లేష్ డాక్టర్లు సుమతి, కుసుమ, గ్రామ కార్యదర్శి నవీన్, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు సవిత, ఫయాజ్, రాణి, జానీభేగం పాల్గొన్నారు.

తిరుమలగిరి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమరగొమ్ముల స్నేహలత సురేందర్రావు,జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్ అన్నారు.మండలపరిధిలోని వెలిశాల గ్రామంలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల వీరయ్య, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్,క్యాంప్ డాక్టర్ సమతారాణి, సూపర్‌వైజరు స్వరూపకుమారి, లలిత, పంచాయతీ కార్యదర్శి ధరావత్ బీంజ, సరిత,వెంకటమ్మ,రజిత, ఎల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకనే బీజేపీ కుట్ర

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కాంగ్రెస్ను ఎదుర్కొనే ధైర్యం లేకనే బీజేపీ కుట్రలు పన్నుతోందని టీపీసీసీ కార్యదర్శి రమేష్‌రెడ్డి ఆరోపించారు.హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా మండలంలో నిర్వహిస్తున్న పాదయాత్ర మంగళవారం చిన్నగారకుంట, పెద్దగారకుంట, ఎల్లప్పకుంట, సీతమ్మతండా, జల్మాలకుంట, న్యూబంజారహిల్స్ గ్రామాల్లో కొనసాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను ఆదరిస్తే ప్రజల కష్టాలు కనుమరుగవుతాయని రాహుల్‌గాంధీపై పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హత వేటు వేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ 9 ఏండ్ల పాలనలో అప్పులపాలు చేశారే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.ఎల్లప్పకుంటతండాలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ బాబునాయక్, వార్డు సభ్యులు శారద, సైదులుకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, యాట ఉపేందర్, ఎంపీటీసీలు గద్దల నాగరాజు, కొండేటి పవన్‌కుమార్, నాయకులు కుందూరువెంకటరెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, స్వామినాయుడు, ఫరూక్, గోపాల్‌రెడ్డి, దేవేందర్, లింగయ్య, దాసరిమట్టయ్య, ఫరూక్, సంజయ్, ధర్మ, శ్రీరామ్, ధరావత్ శ్రీను, బీమ,కమలమ్మ, సక్రి, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి ఉత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యానగర్ లో నిర్వహించే శ్రీ రామనవమి ఉత్సవాలను జయప్రదం చేయాలని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ అన్నారు.శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా మంగళవారం వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ నివాసం నుండి శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను విద్యానగర్‌కు తీసుకెళ్లి బేబిమూన్ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన కల్యాణమండపం వద్దకు తీసుకొచ్చారు.అనంతరం వేద పండితులు పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, లయన్స్ క్లబ్ రీజినల్‌చైర్మెన్ చిలుముల శ్రీనివాసరెడ్డి, నూకల వెంకట్‌రెడ్డి, గుండా శ్రీధర్, మిట్టపల్లి రమేష్, మంచాల శ్రీనివాస్, మిర్యాలశివకుమార్, వుల్లి రామాచారి,తెరట్‌పల్లి సతీష్, ఎలగందుల సుదర్శన్, ఎల్లంబట్ల రమేష్, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, బెజగంఫణి, నల్లపాటి రమేష్, కక్కిరేణి శిరీష, నల్లపాటి అనురాధ, మల్లు వెంకట్రామరెడ్డి, పోతుగంటి మల్లికార్జున్, పారెపల్లి శ్రీనివాస్, రాచకొండ వేణు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సహకార సంఘం అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మెన్ నంబూరు సూర్య అన్నారు.మంగళవారం మండలపరిధిలోని కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.నూతన ధాన్యం గోదాము నిర్మాణం,సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన హెచ్ఆర్ పాలసీ,దాని విధివిధానాలు,చైర్మెన్ల గౌరవవేతనం మొదలైన అంశాల గురించి కార్యవర్గ సభ్యులతో చర్చించారన్నారు.సంఘం సభ్యులు, రైతులు,బ్యాంకు వారూ , సిబ్బంది సహకారంతో సంఘం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్లు ముత్తవరపువీరయ్య, నల్లూరి రమేష్, బాలేబోయిన వెంకటేశ్వర్లు,మార్తి లక్ష్మీనర్సయ్య, ఎజండ్ల సులోచన తదితరులు పాల్గొన్నారు.

తల్లీబిడ్డల క్షేమం కోసమే అంగన్వాడీకేంద్రాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

తల్లి బిడ్డల క్షేమం కోసమే అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటయ్యాయని ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి అన్నారు.మంగళవారం మండలపరిధిలోని కూచిపూడి గ్రామంలో ఐసీడీఎస్ కోదాడ ప్రాజెక్ట్ పరిధిలోని గుడిబండ, నల్లబండగూడెం క్లస్టర్స్‌కు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలకు నిర్వహించిన పోషణ పక్షం అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ఆరోగ్య తెలంగాణ సాధన దిశగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తల్లీ బిడ్డల క్షేమం కోరుతూ అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తూ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్రానికి పూర్వం తెలంగాణ రాష్ట్రం తర్వాత అనేలా విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసశర్మ, సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణ, ఏపీఎం వీరబాబు, పంచాయతీ కార్యదర్శులు జీవిత, ప్రభాకర్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నాగారం :మండలకేంద్రంలోని హైస్కూల్‌లో ఐసీడీఎస్,సమ భావన సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం పోషణ పక్వాడపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, బాల బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు,గుడ్లు, బెల్లం వంటి వాటిని క్రమం తప్పకుండా తీసుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న,తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, సర్పంచ్ చిప్పలపల్లి స్వప్న,ఏపీఎం ఆనంద్, వీబీకే రేణుక, అంగన్‌వాడీ టీచర్లు సుమిత్ర, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు :మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో, పోషణ పక్వాడ వారోత్సవాలు భాగంగా మన ఊరు- మన పోషణ మన ఆరోగ్యం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోషక విలువలు కలిగిన తృణధాన్యాలను ప్రదర్శించారు. గ్రామ సర్పంచ్ భోగాల వీరారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వాలు గర్భిణులకు, బాలింతలకు,ఐదేండ్ల పిల్లలకు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నారన్నారు.మీరంతా ఉపయోగించుకొని



ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు.ఐసీడీఎస్ పాలకవీడు సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ మనం ప్రతిరోజు పోషకాలతో కూడిన సమతుల్య భోజనంలో భాగంగా మినుములు, రాగులు, సజ్జలు,మంచి సెనగలు,జొన్నలు మొదలగునవి ఒక పూట భోజనంలో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎస్.ప్రేమలత, డి.జానకమ్మ, విజయలక్ష్మీ, దీపికి, ధనలక్ష్మీ గ్రామస్తులు కందగట్ల అనంతప్రకాష్, కీత శ్రీనివాస్, సుజాత,ఎల్లయ్య, సంఘమిత్ర అధ్యక్షులు బొమ్మకంటి అరుణ, కందగట్లభానుమతి, తిప్పిరిశెట్టి శైలజ, సుందరినాగమణి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల: మండలంలోని కల్లూరు గ్రామ అంగన్‌వాడీకేంద్రాల్లో పోషణ పక్వాడ వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పల్లెపంగు నాగరాజు పాల్గొని మాట్లాడతూ,మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే,మెరుగైన సమాజాన్ని ఇవ్వగలుగుతామన్నారు.చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వెంకటనర్సయ్య, అంగన్‌వాడీ టీచర్స్ జూలకంటి భూదేవి,ఉప్పెల్లి సబ్జాతా, వార్డు సభ్యులు సిరికొండ వెంకటమ్మ, ఏఎన్ఎం ఉపేంద్ర,వీబీకేఎస్ సిరికొండ రాజ్యం,బుడిగె సుక్కమ్మ,సిరికొండ నవీన్, ఆశావర్కర్ శెనగాని సైదమ్మ, ఉప్పెల్లి రాణి,ఆయాలు వెంకటమ్మ, సుబాన పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఆహారపు అలవాట్లలో చిరు ధాన్యాలను చేర్చుకోవడం ద్వారా ఐరన్ పుష్కలంగా లభిస్తుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసి మాట్లాడారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించి చిరుధాన్యాలతో చేసిన వివిధ రకాల వంటకాలను రుచి చూశారు.ఈ కార్యక్రమంలో డీపీఎం రాజుభాయి, తహసీల్దార్ శేషగిరిరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏఓ కృష్ణసందీప్, ఏపీఎం అజయ్, డీటీ పద్మ, ఆర్ఐ స్వప్న, అంగన్వాడీ సూపర్వైజర్ ఉపేంద్ర,పీహెచ్‌సీ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, అనంతలక్ష్మి, సీసీ చెన్నయ్య, మంజుల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: పోషకాహారంతోనే తల్లి బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యమని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు.మండలకేంద్రంలోని అంగన్వాడీ ఆధ్వర్యంలో ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఏపీఎం మల్లేష్, ఎంఈఓ బాలునాయక్, సమైక్య అధ్యక్షురాలు గాదరి జయమ్మ,ఐసీడీఎస్ సూపర్వైజర్ అనిత, అంగన్‌వాడీ టీచర్లు నవనీత,సునంధ, కవిత,భాగ్యమ్మ, అంజమ్మ, ధనలక్ష్మి, నాగమణి, సునీత, యశోధ,ఆర్పీల సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ ఆధ్వర్యంలో పోషణ పఖ్వాడ్ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ చిరుధాన్యాలలో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని, అవి తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు.ఎక్కువగా ఫైబర్,ప్రోటీన్స్ ఉంటాయన్నారు.ఐసీడీఎస్ సూపర్వైజర్ కైరున్నిసా మాట్లాడుతూ చిరుధాన్యాలలో గల పోషక విలువలు విటమిన్ సీ,ఐరన్ ల గురించి గర్భిణులకు, బాలింతలకు వివరించారు.సీహెచ్ఓ బిచ్చునాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ వ్యక్తిగత ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీను,తహసీల్దార్ రమణారెడ్డి, కౌన్సిలర్స్ సరిత, ప్రియలత, నరేష్ పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో...

కంటివెలుగుతో పేదలకు వెలుగు నింపుతుంది

నవతెలంగాణ-అర్వపల్లి

కంటివెలుగు పథకంతో పేదలకు వెలుగు నింపుతుందని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని లోయపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదరి శాంతమ్మ,మాజీ సర్పంచ్ వల్లపుగంగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు గాదరి వెంకన్న,ఉపసర్పంచ్ ఉల్లేందుల వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి భద్రమ్మ,డాక్టర్ మణిరత్నం, వేణు,చరణ్‌నాయక్ పాల్గొన్నారు.

పార్టీలో వర్గపోరును సహించం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలో బీఆర్ఎస్‌లో వర్గపోరును సహించేది లేదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు క్రిష్టిపాటి అంజిరెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తిగత కారణాలను పక్కనపెట్టి ఐక్యంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేశారు.మూడు రోజులుగా మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో, పై పార్టీ నిర్ణయం మేరకు ఆత్మీయ సమ్మేళనాలను జరిపిన ఆయన 'నవతెలంగాణ'తో ముచ్చటించారు. తమ ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాల ఫలాలు, నేడు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో కనిపిస్తున్నాయన్నారు.2014 కన్నా ముందుతో పోల్చితే నేడు గ్రామాల్లో మౌలికవసతుల కల్పన, సమగ్ర అభివృద్ధి జరిగిందన్నారు.క్షేత్రస్థాయిలో తమ పార్టీ క్యాడర్ ప్రజానీకానికి ఈ అభివృద్ధిని వివరించడంలో కొంత వెనుకపడ్డామన్నారు.మండలంలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి, గ్రామాల్లో పార్టీ క్యాడర్ లో ఉన్న సమన్వయ లోపాన్ని సరిదిద్దడానికి, కార్యకర్తలతో ప్రత్యక్షంగా మాట్లాడడానికి, వారి సమస్యలు వినడానికి ఈ ఆత్మీయసమ్మేళన కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందన్నారు.ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రత్యేక చొరవతో, గ్రామాల్లో సీసీరోడ్లు,డ్రయినేజీలు, రైతు వేదికలు, శ్మశానవాటికల నిర్మాణం, మనఊరు-మనబడి కార్యక్రమం ద్వారా మండలంలో పది ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షురాలు కొమ్మగాని అచ్చమ్మ, అధికారప్రతినిధి పసుపులేటి సైదులు, పీఏసీఎస్‌చైర్మెన్ ఎర్రెడ్ల సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి రవినాయక్, మూడు గోపాల్‌నాయక్, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎల్లంచెరువు జాన్‌రెడ్డి, బాలునాయక్, మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.

అనర్హత వేటును తక్షణమే ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటును వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం వేటును నిరసిస్తూ పట్టణంలో యువకులతో కలిసి నల్లచొక్కా ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం బస్టాండ్ వద్ద మౌనదీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమంలో రేవంతన్న సైన్యం నియోజకవర్గ నాయకులు జలంధర్ భగత్,రాము, పాషా, పిచ్చయ్య, బాలాజీనాయక్, నాగరాజు,కిరణ్, రామకోటయ్య,హరిలాల్, హస్సన్, మహేష్, రాంబాబు,ప్రేమ్, సాయి, శంకర్ తదతరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పెద్దలహస్తంతోనే టీఎస్పీఎస్సీ పేపర్‌లీకేజీ

సూర్యాపేట:టీఎస్పీఎస్సీ పేపరు లీకేజీలో ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని, దానికి వెనక కేవలం ఇద్దరు ఉద్యోగుల హస్తం ఉందని ప్రభుత్వం తరపున మంత్రి కేటీఆర్ చేస్తున్న ప్రచారం వాస్తవాలను పక్కదోవ పట్టించే కుట్రలో భాగమేనని తెలంగాణ జనసమితిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇన్‌చార్జి ధర్మార్జున్ ఆరోపించారు.మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పాలకుల అవినీతి, అసమర్థతతోనే పేపరు లీకేజీ జరుగుతుందన్నారు.అది పెద్దల అండదండలతో ఒక వ్యాపారంగా ఎదిగిందని ఆరోపించారు. పైసల ఆశతో పాలకులు చేస్తున్న ప్రశ్నాపత్రాల వ్యాపారం విద్యార్థుల జీవితాల్లో నిప్పులు పోసిందని ధ్వజమెత్తారు.రద్దయిన పరీక్షకు హాజరైన విద్యార్థులందరికి రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాంద్ర మల్లయ్యయాదవ్,యువజన సమితి జిల్లా నాయకులు యాకుబ్‌రెడ్డి, ఎస్టీసెల్ పట్టణ కన్వీనర్ దేవత్‌సతీశ్, మల్సూర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు వడ్డీ చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలి

చివ్వెంల :ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా తీసుకున్న వ్యవసాయ రుణాల వడ్డీలు రైతులు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని పీఏసీఎస్‌చైర్మెన్ మారినేని సుధీర్‌రావు అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.సంఘం ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత హెచ్ఆర్ పాలసీ ద్వారా రాష్ట్రంలో పనిచేస్తున్న సంఘం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించినందుకు సీఎంకేసీఆర్‌కు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డికి సంఘం ఉద్యోగుల తరఫున ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో కార్యదర్శి జూలకంటి శ్యాంసుందర్‌రెడ్డి, పీఏసీఎస్‌వైస్‌చైర్మెన్ కుర్ర సైదులు, డైరెక్టర్లు శ్రీను, రమేష్, రవీందర్, సలీం, ఏసయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ధరావత్ బాబునాయక్, మిర్యాల గోవిందరెడ్డి, రైతులు అప్పిరెడ్డి, నర్సిరెడ్డి, సిబ్బంది కృష్ణారెడ్డి, మహేందర్, వీరన్న, సందీప్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగును కార్యకమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పమ్మి జనార్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నెల్లికల్ గ్రామ పంచాయతీలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిర్లా, డాక్టర్ నగేష్ సూపర్ వైజర్ శ్రీనివాస్, ప్రవళిక, ఏఎన్ఎం కరుణ, జీఎన్ఎంలు, ఆశావర్కర్లు, వార్డు మెంబర్లు ఉన్నారు.

మతోన్మాద బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరంకుశ, అ ప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా, ఐక్యంగా పోరాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం సీపీఐ నల్లగొండ నియోజకవర్గం సమావేశం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నుండి సీపీఐ జాతీయ కమిటీ పిలుపుమేరకు పెద్ద ఎత్తున నియోజకవర్గం జిల్లా స్థాయిలలో ప్రచార జాతులు పాదయాత్ర నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ. వీరస్వామి, కనగల్లు మండల కార్యదర్శి సత్యనారాయణ, నల్లగొండ పట్టణ కార్యదర్శి రమేష్, లెనిన్, ముత్యాలు, విగ్నేష్, నేతి యాదగిరి, కేఎస్ రెడ్డి, కౌసల్య ధోతి పాండరీ మదర్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే ఆరోగ్యం

నవతెలంగాణ-మర్రిగూడ

నిత్యం చిరుధాన్యాలతో తయారు చేసుకున్న ఆహారం తీసుకోవడం మూలంగా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్వైజర్స్ పద్మ అన్నారు. మంగళవారం మర్రిగూడ మండలం ఖుదభక్షపల్లి, వెంకెపల్లి గ్రామాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు మెంబర్లు, ప్రధానోపాధ్యాయులు శారద, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం కమ్మగూడ గ్రామ పరిధిలోని భోజ్యతండాకు చెందిన ముడావత్ శ్రీను ఎద్దు మంగళవారం ఉదయం ప్రమాదవశాత్తు పశువుల కొట్టానికి సమీపాన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ తీగలకు తగిలి మృతి చెందింది. ఎద్దు ఖరీదు సుమారు లక్ష రూపాయలు ఉంటుందని, నిరుపేద కుటుంబమైన తమని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు వాపోతున్నారు.

పేద ప్రజల వైద్యం కోసం ఆర్థిక సాయం

నవతెలంగాణ-దేవరకొండ

ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయ నిధులు నుంచి పేద ప్రజల వైద్యం కోసం ఆర్థిక సహాయం చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎనిమిది మందికి రూ. 2.60 లక్షలు సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మారుపాకుల సురేష్‌గౌడ్, వేముల రాజు, మోహన్ కృష్ణ ,బొడ్డుపల్లి కృష్ణ, శ్రీశైలం గౌడ్, అనంతగిరి, వెంకటయ్య, లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 17 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చిన్న నారాయణపురం గ్రామ శివారులో గల సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో మంగళవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 17 మంది గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ టీ.రమ పేర్కొన్నారు. మొత్తం 303 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 286 మంది విద్యార్థులు హాజరు అయినట్లు తెలిపారు.

స్వచ్ఛతా ర్యాలీ

నవతెలంగాణ- చండూర్

చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ ఎండీ.ఖాజా మొయిజుద్దీన్ అధ్వర్యంలో చండూరు మున్సిపల్ పరిధిలో స్వచ్ఛతా మషాల్ మార్చ్ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మెన్ దోటి సుజాతవెంకటేష్, కౌన్సిలర్స్ తోకల వెంకన్న, అనంత మంగమ్మగిరిధర్, మున్సిపల్ మేనేజర్ పీ.ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ ఆర్.అరుణకుమారి, టీఎంసీ ఎన్. సరిత, ఈ ఈ ఎమ్. అరవింద్ రెడ్డి, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

నవతెలంగాణ-నకిరేకల్



రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మెయిన్ సెంటర్‌లో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతును నొక్కుతుందన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ల గాజుల సుకన్య, దైద స్వప్న, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు నూకల రఘునందన్‌రెడ్డి, ముద్దం విజయ్, అల్లి అంజన్ యాదవ్, రెడ్డిపల్లి స్వామి , కందగట్ల వాసు, ఎండీ. యూసుఫ్, అబ్దుల్ మజీద్ , గోగుల శ్రీరాములు పాల్గొన్నారు.

లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలి

- గ్రౌండింగ్ బాధ్యత బ్యాంకర్లదే
- అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లాలో నిర్దేశిత లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. జిల్లా అభివృద్ధికి, వివిధ సంక్షేమ శాఖలు చేపడుతున్న ఆర్థిక, చేయూత పథకాలు అర్హులైన లబ్దిదారులకు, పంట రుణాలు రైతులకు, విద్యకు సంబందించిన రుణాలు సకాలంలో చేరేలా బ్యాంకర్లు, సంబంధిత శాఖాధికారులు కృషి చేయాలని అన్నారు. మంగళ వారం జిల్లా కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ కార్పొరేషన్ల రుణాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై బ్యాంకర్లతో డిసిసి,డి.ఎల్.అర్.సి త్రైమాసిక సమావేశం నిర్వహించి వార్షిక రుణ ప్రణాళికలో డిసెంబర్ నాటికి సాధించిన లక్ష్యాలు సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వార్షిక రుణ ప్రణాళిక కేటాయింపు 8091 కోట్లు కాగా 8790 కోట్ల రూ.లు ప్రాధాన్యత,ప్రాధాన్యేతర రంగాలు,ఇతర రంగాలకు రుణాలు అందించి నట్లు తెలిపారు.వ్యవసాయ అనుబంధ రంగాలకు 6479 కోట్ల కు గాను 4541 కోట్లు రూ.లు రైతులకు రుణం గా డిసెంబర్ 2022 నాటికి అందించినట్లు,మార్చి చివరి వరకు లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణిత వ్యవధిలోగా గ్రౌండింగ్ చేయాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులదేనని, బ్యాంకులు ఇచ్చే సబ్సిడీలపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. సమావేశంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వయం ఉపాధి శిక్షణ సంస్థ 2021-22 కార్యక్రమాల వార్షిక నివేదికను అదనపు కలెక్టర్ విడుదల చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో 2023 సంవత్సరమును ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరముగా ప్రకటించిన సందర్భంగా పర్యావరణవేత్త మిట్టపల్లి సురేష్ గుప్త చిరుధాన్యాల ఆహార పదార్థాలను అందిచడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ అన్నీ శాఖ అధికారులతో పాటు బ్యాంకర్లనును కూడా అధికారిక సమావేశములలో మిల్లెట్స్ ఆహార పదార్థములను విధిగా అందిచాలని సూచించారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం శ్రామిక్, డీఆర్‌డీఓ కాళిందిని, నాబార్డ్ డి.డి.యం.వినయ్, ఎస్‌బీ ఐసీఎం మురళి, బ్యాంకు మేనేజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-పెద్దవూర



మండలం లోని పులిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ అధ్యక్షతన మంగళవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించి సమాజానికి మంచిపేరు తీసుక రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ దాసరి లింగమ్మ, ఉపసర్పంచ్ చిరంజీవి, ఉపాధ్యాయులు వీరారెడ్డి, రాములు, శీనయ్య, మధుబాబు, జానయ్య, లింగయ్య, వెంకట్‌రెడ్డి, అరవిందరెడ్డి, లచ్చయ్య, సిఆర్పి పరమేష, నాగార్జున, సైదమ్మ, పరమేష, ఆనంతమ్మ పాల్గొన్నారు.

భారత జాతిని ఏకం చేసేందుకే జోడో యాత్ర



నవతెలంగాణ-మాడుగులపల్లి

అధికారం కోసం కులాల, మతాల పేరిట దేశ ప్రజలను చీల్చాలని బీజేపీ ప్రయత్నిస్తుంటే రాహుల్ గాంధీ భారత జాతిని ఏకం చేసేందుకు భారత్ జోడో యాత్ర చేపట్టారని మిర్యాలగూడ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధి మాడుగులపల్లి మండలం ఆగా మోత్కూర్, గుర్రప్ప గూడెం,, చిన్న గూడెం, భీమనపల్లి, చర్లగూడెం, కల్వాల పాలెం,గ్రామాలలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా బీఎల్ఆర్‌కు చర్లగూడెం, కల్వెలపాలెం గ్రామాల ప్రజలు భారీఎత్తున స్వాగతం పలికి ఊర్లో సమస్యల గురించి తెలిపారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థను కొల్లగొట్టిన నీరవ్ మోడీ, లలిత్ మోడీని విదేశాల నుంచి వెనక్కి రప్పించడంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, రావు ఎల్లారెడ్డి, వేములపల్లి ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, గుర్రప్పగూడెం మాజీ సర్పంచ్ కట్టా కృష్ణారెడ్డి, ఆంజనేయులు, కృపయ్య, చింతకాయల సతీష్, ఎల్లయ్య వేణుగోపాల్ రెడ్డి, నాగరాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'వాగ్దానాలను మరిచిన కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గత ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ఏ మేరకు నెరవేర్చారో సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎల్వీ. యాదవ్ డిమాండ్ చేశారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గతంలో టీడీపీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి చేరేవేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పలు వార్డులలో అభివృద్ధిని వివరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుండు వెంకటేశ్వర్లు, సిద్ధిక్, బక్కతోల్ల ఇస్తారి, ఎంఎ. రఫిక్, కొండేటి దయాకర్, వీర్ల పరమేష్, దాడి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాపడాల పేరుతో మహిళల నుంచి డబ్బులు వసూలు

నవతెలంగాణ-కొండమల్లెపల్లి

ఓ మహిళ పాపడాల వ్యాపారం పేరుతో తోటి మహిళల నుంచి మనిషికి 500 రూపాయలు చొప్పున డబ్బులు వసూలు చేసుకొని మహిళలకు బురిడీ కొట్టించిన సంఘటన మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గుర్రంపోడు మండలం చేపూరు గ్రామానికి చెందిన కోరే సరళ గత కొన్ని నెలల క్రితం కొండమల్లపల్లి పట్టణంలో కొందరి మహిళలతో సన్నిహితం ఏర్పాటు చేసుకుంది. నిరుపేదలైన మహిళలను ఆసరాగా చేసుకొని మీకు ఉపాధి కల్పిస్తామని ఆశ చూపి ప్రతి మహిళ నుంచి 500 రూపాయలను సభ్యత్వం పేరుతో వసూలు చేసి మహిళలకు పాపడాలు తయారు చేసేందుకు పిండిని సరఫరా చేసి మహిళలు తయారు చేసిన పాపడాలను తీసుకువెళ్లి నెలలు గడుస్తున్న డబ్బులు ఇవ్వకపోవడంతో ఆ మహిళను మంగళవారం బాధితులంతా కలిసి తమ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆ మహిళ పొంతనలేని సమాధానం చెప్పడంతో అనుమానం వచ్చిన మహిళలకు బాధితులంతా కలిసి పోలిసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి సరళ అనే మహిళలను స్టేషన్ వద్దకు తీసుకువెళ్లి విచారించగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇస్తామని పోలీసుల ముందు బాధితులకు హామీ ఇచ్చింది. ఈ విషయంపై ఎస్ఐ వివరణ కోరగా వసూలు చేసిన డబ్బులు బాధితులందరికీ తిరిగి చెల్లిస్తానని చెప్పడం జరిగిందని, ప్రజలు ఎవరు కూడా అత్యాశకు పోయి మోసపోవద్దని సూచించారు.



ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన సామా యాదగిరిరెడ్డి ఆదివారం ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి జారీపడి మృతి చెందారు. మంగళవారం యాదగిరిరెడ్డి మృతదేహానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పులా మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీటీసీ పుల్లంల ముత్తయ్య, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

ఈనెల 31 నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కోసం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మండల నాయకులతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ యువ నాయకులు ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ హాజరై మాట్లాడారు. సన్నాహక సమావేశం విజయవంతం కోసం పార్టీ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు, జిల్లా ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమ్మేళానాన్ని విజయవతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీ నాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్య నాయక్, మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ చినరామయ్య, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొత్త మర్రిరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు కుర్ర శీను, మండల రైతు సమన్వయ అధ్యక్షులు సూర్య నాయక్, గ్రామ సర్పంచులు భీమా నాయక్ ,తుమ్మల కొండలు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవ తెలంగాణ- రాజాపేట

మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 231 రోజుకు చేరుకుంది.. ఈ దీక్షకి బొంతసుధాకర్ మడురివెంకటేశం చల్లురిచిన్నపోచయ్య, నెరల్లాభద్రయ్య, కటకంప్రశాంత్, వడ్లకొండనారాయణ, గొర్రెంకలశంకరయ్య, తుంగచంద్రమౌళి ,శ్యామలభాస్కర్ ,బల్లనరాహరి కలకుంట్లకొమురయ్య కుందనపల్లిరాజు గోళికిరణ్ బొమ్మనరేష్, కటకంనగేష్ ,కటకంగణేష్, గోట్టిపాములశ్రీనివాస్ గుర్రంసిద్ధిరాములు లెల్లెపటిపాపిరెడ్డి బందెలయదగిరి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ ,ఎంపీటీసీ రేణుక పెంటయ్య గౌడ్, పల్లె ప్రవీణ్ రామిండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగిన తహసీల్దార్ బదిలీ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

తాసిల్దార్ శ్రీనివాస్ రాజ్ యాదగిరిగుట్టకు బదిలీ అయినట్లు ప్రచారం జోరు అందుకుంది.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. యాదగిరిగుట్టలో పెండింగ్ ఫైల్స్ అత్యధికంగా ఉండడంతో పరిష్కరించగల శక్తి,సామర్థ్యాలు గల శ్రీనివాసరాజు ను యాదగిరిగుట్టకు బదిలీ చేయాల్సిందిగా ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత సూచన మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తాసిల్దార్ బదిలీ నీ నిలిపివేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినట్లు తెలిసింది దీంతో తాసిల్దార్ బదిలీ నిలిచిపోయినట్లు తెలిసింది.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ -ఆలేరు రూరల్

ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన మద్దెల నర్సమ్మ అనారోగ్యం ఉండడంతో వారి ఆస్పటల్ నిమిత్తం ఖర్చులకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయడంతో పీఏసీఎస్ ఛైర్మెన్ మొగలగాని మల్లేశం మంగళవారం అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అంగడి బిక్షపతి ,వార్డు సభ్యులు సువర్ణ ,విజయ్ నాయకులు వెంకటేష్, రామచంద్ర ,నర్సింలు ,సోములు ,యాదగిరి ,కృష్ణ, వెంకటేష్ ,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-బీబీనగర్



తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా సైనిక శిక్షణ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహించారు. శిబిరం రెండవ రోజు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పచ్చదనం పరిశుభ్రత వ్యాధులు, నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుర కంటి సత్తిరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ యొక్క కృషిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొలను సత్యమని గారు గ్రామ ఉపసర్పంచ్ వడ్డే సదాలక్ష్మి గారు వార్డ్ మెంబర్స్ ,కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ను అభినందించారుఅంగన్వాడి కేంద్రాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ,పిఓ సందర్శించారు. పోషకాహార ప్రాధాన్యతను చిన్నారులకు వివరించడం జరిగింది.

రైతు ఉత్పత్తి దారుల అభివృద్ధే నాబార్డు ధ్యేయం

పెద్దవూర : రైతు ఉత్పత్తి దారుల అభివృద్ధే నాబార్డు ధ్యేయం అని తెలంగాణ రీజనల్ నాబార్డు జనరల్ మేనేజర్ లినిగో అరుల్ సెల్వాన్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో శ్రీ సేద్య రైతు సేవా సంస్థ నల్లగొండ వారి ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటు వలన కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు నల్లగొండ, సూర్యాపేట జిల్లా మేనేజర్లు వినయ్‌కుమార్, సత్యనారాయణ, సీఎస్ఏఆర్ఎస్ఏ ఛైర్మెన్ రామమూర్తి, పెద్దవూర రైతు ఉత్పత్తి దారుల కంపెనీ చెర్మెన్ సోమా కృష్ణమూర్తి, సిఈఓ జానారెడ్డి, డైరెక్టర్లు పవన్ కుమార్, శ్రీనివాస రెడ్డి అంజిరెడ్డి, అనంతమ్మ, సీఈఓ సోమా కృష్ణమూర్తి, రైతు ఉత్పత్తి దారులు జానారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి అంజిరెడ్డి పాల్గొన్నారు.

మల్లేశ్‌పై కేసులను ఎత్తివేయాలి

నవతెలంగాణ-వేములపల్లి

సీపీఐ(ఎం) నాయకులు డబ్బికారు మల్లేశ్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్ అన్నారు. మంగళవారం మండలంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన చైతన్య యాత్రలో భాగంగా ప్రశాంత వాతావరణంలో మిర్యాలగూడలో సభ నిర్వహించగా అక్రమ కేసులు పెట్టడం సరైనది కాదన్నారు. వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. **మిర్యాలగూడ :** కమ్యూనిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ.సయ్యద్, మండల సమితి సభ్యులు వలపట్ల వెంకన్న, బంటు రాజేశ్వరి, వల్లబ్ దాసు, సురేందర్, బంటు బుచ్చయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నీకంటే ఎక్కువ..మాకే హక్కు

- **మా అనుభవాలను చెప్పి ముందుకు నడిపిస్తాం**
- **చిన్న అవసరాలు తప్ప.. డబ్బుతో పని లేదు**
- **రాబోయే ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర మాదే**
- **నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూలో టీడీపీ సీనియర్ నాయకులు, నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్వీ. యాదవ్**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు... అనే నినాదంతో ఏర్పాటైన తెలుగుదేశం పార్టీ నేడు 41 వ వసంతంలోకి అడుగు పెట్టింది. 1982 మార్చి 29 న హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని ఓ చిన్న గదిలో నందమూరి తారక రామారావు మానస పుత్రికగా పార్టీ పురుడు పోసుకుంది. ఎన్నో చారిత్రక ఘట్టాలకు కేంద్ర బిందువుగా నిలిచింది. సవాళ్ల సంక్షోభాలను తట్టుకొని ముందుకు సాగుతోంది. తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలిరా అంటూ ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపుతో ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజాభిమానాన్ని చురగొంటూ.. ఎంతో చరిత్రను నిక్షిప్తం చేసుకుంది. పడి లేచే కెరటం టీడీపీకి సరిగ్గా సరితూగే పదం. ఒకటి కాదు రెండు కాదు నాలుగు దశాబ్దాల పాటు ఎన్నో ఒడిదుడుకులు వచ్చిన .. పార్టీ పని అయిపోయిందన సూటిపోటి మాటలు.. పార్టీ ఆనవాళ్లే లేకుండా చేస్తామన్న హెచ్చరికలు.. ఫినిష్ అంటూ మరికొందరి బెదిరింపులు ఇలా అన్ని ఒడిదుడుకులను తట్టుకోలేని నిలబడిన పార్టీ. తెలుగు వాడి ఆత్మ అభిమానాన్ని వినువీధికి ఎగరవేసిన తెలుగుదేశం పార్టీ పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఎలా ఉంది.. భవిష్యత్తులో ఎలా ఉండబోతుంది.. రాబోయే ఎన్నికల్లో టీడీపీ పాత్ర.. తదితర విషయాలపై టీడీపీ సీనియర్ నాయకులు, నల్లగొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్వి. యాదవ్ నవ తెలంగాణకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

తెలంగాణ వచ్చాక గత 7, 8 సంవత్సరాల గా పార్టీ మనిగడ ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది? భవిష్యత్తులో ఎలా ముందుకు వెళ్ళనున్నారు?

తెలుగుదేశం పార్టీ పూర్తిగా ప్రజల పార్టీ. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అనే గొప్ప నినాదంతో ఏర్పడ్డ పార్టీ. ప్రజలకు టిడిపి పై ఆధారన ఎప్పుడు తగ్గలేదు. కెసిఆర్ టిడిపి ఆంధ్ర పార్టీ అని, చంద్రబాబును ఆంధ్ర ముఖ్యమంత్రి అని ముద్ర వేశారు. దాంతో ఇబ్బంది జరిగిన మాట వాస్తవమే. తెలంగాణ వచ్చిందని ఆ ఆనందంలో కేసీఆర్ వైపు ప్రజలు మొగ్గు చూపారు. రెండవసారి కష్టంగానే అధికారంలోకి. నిరుద్యోగులను మభ్యపెట్టి, ఇతర పథకాలను ఆశగా చూపుతూ ప్రజలను మభ్య పెట్టాడు. తెలంగాణ వచ్చాక కూడా 15 సీట్లు సాధించిన ఘనత మాదే. గతంలో మేము చేసిన అభివృద్ధిని ప్రతి గడపకు తీసుకు వెళ్లేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం. కెసిఆర్ టిఆర్ఎస్ నుండి టిఆర్ఎస్ అంటున్నారు. అదే మా ఆయుధం.

కాసాని జ్ఞానేశ్వర్ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాక పార్టీలో కొత్త జోష్ వచ్చిందని అంటున్నారు. వాస్తవమేనా?

కాసాని జ్ఞానేశ్వర్ మొదటి నుండి బడుగు బలహీన వర్గాల బిడ్డ. ఆ రోజుల్లోనే 30కి పైగా కుల సంఘాలను ఏర్పాటు చేసి వారిలో చైతన్యం తీసుకువచ్చిన ఘనత ఆయనది. అందుకే ఆయనపై నమ్మకం. టిడిపిని అధికారంలోకి తెచ్చుకుంటే దొరల పాలన, గడీల పాలన పోయి మళ్లీ మంచి రోజులు వస్తాయని ప్రజలు నమ్ముతున్నారు. ప్రజాభిమానంతోనే ఖమ్మంలో సభ సక్సెస్ అయింది. అదే స్ఫూర్తితో ముందుకు వెళ్తాం.



2014లో తెలంగాణలో ఎన్ని సీట్లు వచ్చాయి? 2024 కి ఎలా ముందుకు వెళ్లాలని అనుకుంటున్నారు?

తెలంగాణ వచ్చాక కూడా 15 సీట్లు ఇచ్చి ప్రజలు ఆదరించారు. గెలిచిన నాయకులు పార్టీకి నష్టం చేశారు. తెలంగాణలో టిడిపిని బతకలిస్తే వచ్చే ఎన్నికల నాటికి టిఆర్ఎస్ కు భవిష్యత్తు ప్రశ్నార్థం అయ్యే ప్రమాదం ఉందనే ఉద్దేశంతో పార్టీ లేకుండా చేశారు. మభ్యపెట్టి, మాయ చేసి, పదవుల ఆశ చూపి మా ఎమ్మెల్యేలను కొన్నారు. టిడిపిని తెలంగాణలో లేకుండా చేయాలనే దురుద్దేశం టిఆర్ఎస్ ది. ప్రజలు ఎల్లప్పుడూ టిడిపి పక్షానే ఉన్నారు.

పార్టీ వీడిన పాత నాయకులను తిరిగి వెనక్కి రప్పించి వారితో కలిసి పనిచేసే ఆలోచన ఏమైనా ఉందా?

ఎవరు వచ్చినా రమ్మనే ఆహ్వానిస్తాం. పార్టీ కోసం పనిచేస్తూ పదవులు రాని వాళ్ళు చాలామంది ఉన్నారు. వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుంది. ఎవరిని వదులుకోము. కాకపోతే పార్టీ నిబంధనలకు కట్టుబడి పని చేయాల్సి ఉంటుంది.

పార్టీలో మహిళలు, యువతకు ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వనున్నారు?

వారికే మా పార్టీలో ప్రాధాన్యత ఎక్కువ. మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ టిడిపిది. వారికి 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. రిజర్వేషన్లు లేకపోతే ఇప్పుడున్న ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా ఉండేవారు కాదు. మా అనుభవాలను యువతరానికి కి చెప్పి ముందుకు నడిపిస్తాం.

నాడు, నేడు రాజకీయ పరిస్థితులను వివరిస్తారా?

నాడు చిన్న అవసరాలు తప్ప డబ్బులు ఎక్కువ ఖర్చు పెట్టే వ్యవస్థ లేదు. పైసా ఖర్చు లేకుండా గెలిచిన వారే ఎక్కువ. నాడు లక్ష రూపాయలు ఖర్చు పెడితే నేడు అది 100 లక్షలకు చేరింది. చంద్రబాబు లాంటి వాళ్ల సాఫ్ట్వేర్, కార్పొరేట్ రంగాన్ని అభివృద్ధి చేశారు. అందులో లంచమిచ్చే వ్యవస్థ లేదు. అలాంటి వ్యవస్థలే కావాలి. పైసలు లేకుండా ఓట్లు వేసినప్పుడే నిజమైన చైతన్యం వచ్చినట్టు. అప్పుడే అభివృద్ధి జరుగుతుంది. లేదంటే పైపై రంగులు పూసుకుంటూ పోవటమే. ప్రజలు విషయాన్ని గమనించాలి.

వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితి?

రాబోయే ఎన్నికల్లో మాది క్రియాశీలక పాత్ర ఉంటుంది. మిగతా పార్టీలకు పోటీగా ఉంటాం. అన్ని సీట్లలో పోటీ చేస్తాం. వెనక్కి పోయే ప్రసక్తే లేదు. 100 నియోజకవర్గాలలో పార్టీని ప్రతి గడపకు తీసుకువెళ్తాం. చేసిన అభివృద్ధిని చెప్పలేక ఇప్పటికే నష్టపోయాం. ఇక ఆగే ప్రసక్తి లేదు. 30 నుండి 40 సీట్లు మావే. ఏర్పడే ప్రభుత్వం ఏదైనా మాపై ఆధార పడాల్సిందే. కొన్ని నిబంధనలు ఉంటాయి. అవి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా ఉంటాయి. ఎలాంటి అభివృద్ధి చేయని కెసిఆర్ రాష్ట్రాన్ని వదిలేసి దేశం తిరుగుతున్నాడు. టిఆర్ఎస్ కు ఓటు అడిగే హక్కు లేదు. తెలంగాణ ను ఇంతలా అభివృద్ధి చేసిన మాకే ఉంది.

వామపక్షాలతో కలిసి ఎన్నిసార్లు పనిచేశారు?

మాది బలమైన బంధం. మ్యూచువల్ అండర్స్టాండింగ్ ఎక్కువ. 1994, 2009వ సంవత్సరంలో వామపక్షాలతో కలిసి పని చేశాం. అప్పటివరకు కౌన్సిలర్ గా ఉన్న నంద్యాల నరసింహారెడ్డి 1994లో మేము కలిసి పని చేసినప్పుడు తొలిసారిగా ఎమ్మెల్యే అయ్యాడు. ఒకరిపై ఒకరికి అవగాహన నమ్మకం ఎక్కువ.

అభివృద్ధిని ఇన్ని రోజులు ఎందుకు చెప్పలేకపోయారు?

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో మొట్టమొదట లేక ఇచ్చింది టిడిపి నే. ఆంధ్ర సీఎం, ఆంధ్ర పాలకుడు అని ప్రజలను కెసిఆర్ మభ్య పెట్టారు. నేడు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. కెసిఆర్ ఇక్కడ ఒక్క పని చేయలేదు. దేశాన్ని ఎలుత అంటున్నాడు. టిఆర్ఎస్ నుండి టిఆర్ఎస్ అంటున్నాడు. ఇప్పుడు కూడా మేము చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్లకపోతే ఎలా. ఎన్టీ రామారావు చేసిన ఏడు సంవత్సరాల అభివృద్ధిని చంద్రబాబు చేసిన తొమ్మిది సంవత్సరాల అభివృద్ధిని ప్రజలకు వివరిస్తాం. బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడుతాం.

అభివృద్ధి అంటున్నారు కదా అసలు ఎలాంటి అభివృద్ధి జరిగింది?

మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు, ప్రతి గ్రామంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, మాండలిక వ్యవస్థ రద్దు, దేశ చరిత్రలో వితంతువులకు పింఛను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ దే. హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకొని ప్రపంచ దేశాలు గర్వించదగ్గ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, ఐటీ అభివృద్ధి చేసింది చంద్రబాబు. ఇలా అన్ని రంగాలలో అభివృద్ధి జరిగింది. కాలం కలిసి రాక టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు వర్షం రాకపోయినా తిండి కోసం ఏ ఒక్కరు ఆత్మహత్య చేసుకున్న దాఖలాలు లేవు. నేడు అన్ని ఉన్న ఆత్మహత్యలు పెరిగాయి. ఎల్లప్పుడు ప్రజల సంక్షేమం కోసమే పార్టీ పనిచేసింది.

నేటి సభ ఉద్దేశం ఏంటి?

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నేడు ప్రతినిధుల సభ ను ఏర్పాటు చేశారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ముఖ్య నాయకులు సభకు హాజరుకానున్నారు. ప్రతి ఏడాది ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమం తో పాటు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని కర్తవ్యం గా నిర్వహిస్తాము. ఖమ్మం సభ సక్సెస్, ఆంధ్రాలో ఎమ్మెల్సీ గెలుపు తదితర కొత్త జోష్ తో సభ జరగనుంది.

ఇద్దరు మహిళలకు డాక్టరేట్

నవతెలంగాణ-చండూర్



మండలంలోని కస్తాల గ్రామానికి చెందిన గన్నవరం నిర్మలకు, చండూరు మున్సిపల్ పరిధిలోని అంగడిపేటకి చెందిన ఇడికుడ రమాదేవిలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్లు ప్రకటించింది. ఉస్మానియా తెలుగు శాఖ నుండి ఆచార్య సాగి కమలాకర శర్మ పర్యవేక్షణలో "ముకురాల రామారెడ్డి సాహిత్యం -సమగ్ర పరిశీలన " అనే అంశంపై గన్నవరం నిర్మల పరిశోధన చేసింది. డాక్టర్ వారిజా రాణి పర్యవేక్షణలో 'మహాభారతం - వ్యక్తిత్వ వికాసం" అనే అంశంలో ఇడికుడ రమాదేవి పరిశోధన చేసినందుకుగాను ఉస్మానియా విశ్వ విద్యాలయం పీహెచ్డీ పట్టాను ప్రకటించింది. ఈ సందర్భంగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ప్రధాన కార్యదర్శి మద్దోజు సుధీర్‌బాబు, చండూరు సాహితీమేఖల సంస్థ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

'ఏం పట్టనట్టు వ్యవహరించడం దుర్మార్గం'

నల్లగొండకలెక్టరేట్ : టీఎస్పీఎస్సీలో జరిగిన అవకతవకలపై తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత సతమతమవుతూ ఉంటే సీఎం కేసీఆర్ ఏమీ పట్టనట్టు వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అని బీఎస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి దున్న లింగస్వామి విమర్శించారు. బీఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరాహార దీక్ష మంగళవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జాడి రాజు, జిల్లా ఇంచార్జ్ అంబాల అనిల్, ఉపాధ్యక్షులు భీం ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వంటపాక యాదగిరి, జిల్లా ఈసీ మెంబర్ గ్యార మారయ్య, బీసీ నాయకులు వినోద్‌చారి, నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి అంకెపాక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల కేటాయింపుపై సమీక్ష

మిర్యాలగూడ : పోడు భూముల కేటాయింపుపై సోమవారం జాయింట్ కలెక్టర్ భాస్కరరావు సమీక్ష నిర్వహించారు. మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో మిర్యాలగూడ దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ అటవీ భూ సర్వే అధికారులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ రాధా, బాలాజీ నాయక్, తాసిల్దారులు పాల్గొన్నారు.